నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శనివారం
31.01.2026

# వేములవాడలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

- నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘం నేతలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకొని వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బాపూజీకి ఘన నివాళులు అర్పించారు. పట్టణ సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుస్స దశరథం, భవన నిర్మాణ కమిటీ చైర్మన్ కట్కూరి శ్రీనివాస్, ఐవిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి కృపాల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, దేశానికి ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నరాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొమ్మ నటరాజ్, గౌరవ అధ్యక్షులు కటకం జనార్ధన్, కట్కం శ్రీనులతో పాటు వివిధ వాడకట్టు సంఘాల అధ్యక్షులు తనుగుల కిషన్, మాడిశెట్టి మహేష్, ఎర్ర శ్రీనివాస్, ఎర్రవెల్లి శేఖర్, చకినాల అశోక్ పాల్గొన్నారు. అలాగే ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు నూకల శ్రీనివాస్, ఆవోప వేములవాడ అధ్యక్షులు వంగల మహేష్, విశ్వనాథుల శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, బుస్స విజయ్ తదితర ప్రముఖులు పాల్గొని గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# అస్వస్థతకు గురైన నెమలిని అటవీశాఖకు అప్పగింపు:-

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపాలిటీ విలీన గ్రామం శాత్రాజుపల్లి కు చెందిన వ్యక్తులు గుడిసె శ్రీనివాస్ (ఇసాక్),నిఖిల్, ప్రేమ్, చరణ్ లు చేనులో పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో అస్వస్థతకు గురైన ఒక నెమలి కనిపించింది. దీనిని గమనించిన స్థానిక యువకులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని నెమలిని తమ అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నెమలికి తక్షణ వైద్య చికిత్స ప్రారంభించారు. నెమలి ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తున్నామని, పూర్తిగా కోలుకున్న అనంతరం సహజావాసంలో విడిచి పెడతామని అటవీశాఖ అధికారులు తెలిపారు.బాధ్యతాయుతంగా వ్యవహరించిన యువకులుని అధికారులు అభినందించారు.




# వేములవాడలో ప్రశాంతంగా బార్ కౌన్సిల్ ఎన్నికలు

- ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది పొత్తూరు అనిల్ కుమార్
- ఓటు హక్కు వినియోగించుకున్న బార్ అధ్యక్షుడు గుడిసె సదానందం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేడు జరుగుతున్న బార్ కౌన్సిల్ ఎన్నికల్లో భాగంగా వేములవాడ కోర్టులో కౌన్సిల్ ఎన్నికలు ప్రశాంతంగా కొనసగినవి ఎన్నికలకు సంబంధించిన ఓటింగ్ బాక్స్ కు జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి సీల్ వేశారు. అనంతరం ఉదయం 10:30 గంటలకు ఎన్నికలు మొదలయ్యాయి. సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలు కొనసాగుతాయి. ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది పొత్తూరు అనిల్ కుమార్ వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35,316 మంది ఓటు హక్కు కలిగిన న్యాయవాదులు ఉండగా, కౌన్సిల్ అభ్యర్థులుగా 148 మంది పురుషులు, 55 మంది మహిళలు బరిలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో వేములవాడ కోర్టులో 121 మంది న్యాయవాదులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఎంతమంది న్యాయవాదులు ఓటు హక్కు వినియోగించుకున్నారో సాయంత్రం వెల్లడయ్యే అవకాశం ఉంది.ఎన్నికల అబ్జర్వర్ గా సీనియర్ సివిల్ కోర్టు సూపరింటెంట్ అంజయ్య, సహాయ ఎన్నికల అధికారిగా న్యాయవాది నక్క దివాకర్ వ్యవహరిస్తున్నారు.





# మున్సిపల్ ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహణ





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మున్సిపల్ ఎన్నికల నిర్వహణను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేం దుకు గాను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిఓ, ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ హాజరై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి ఎన్నికల నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకుని బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియలో పారదర్శకత, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు.

పోలింగ్ రోజు ఎదురయ్యే వివిధ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేలా అధికారులు ముందస్తు ప్రణాళికతో పని చేయాలని, ఎన్నికల సంఘం ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు శిక్షణ లో భాగంగా ఎన్నికల అధికారులకు అవగాహన కల్పిస్తూ మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా ,ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడేందుకు పోలింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్ లు కీలక పాత్ర పోషిస్తారని, పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రంలో మొత్తం ప్రక్రియను సజావుగా నిర్వహించడం పిఓ యొక్క ప్రధాన బాధ్యత అని అన్నారు. ఓటింగ్ ప్రారంభానికి ముందు పోలింగ్ సామగ్రి సక్రమంగా ఉందో లేదో పరిశీలించడం, మాక్ పోలింగ్ నిర్వహించడం, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం చేయడం వంటి బాధ్యతలు నిర్వహించాలని, ఓటర్ల గుర్తింపు, ఓటరు జాబితా ప్రకారం ఓటు హక్కు కల్పించడం, ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం పిఓ,ఏపిఓ ల సంయుక్త బాధ్యత. ఎన్నికల సమయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడటం, సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడం కూడా వారి విధుల్లో భాగం అని, అలాగే పోలింగ్ ముగిసిన అనంతరం ఓటింగ్ యంత్రాలను సీల్ చేయడం, అవసరమైన పత్రాలను పూర్తిచేసి భద్రంగా స్ట్రాంగ్ రూమ్‌కు తరలించడం వంటి కీలక బాధ్యతలను కూడా పిఓ, ఏపిఓ లు నిర్వర్తిస్తారన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల విశ్వసనీయతను కాపాడడంలో పిఓ,,ఏపిఓ ల పాత్ర అత్యంత కీలకమైనదని వారి నిబద్ధత, పారదర్శకత తో ఎన్నికల ప్రక్రియ విజయవంతం చేయాలని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం లో డీఈఓ రాజు, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ సంబంధిత ఎన్నికల అధికారులు, పిఓ,ఏపిఓ లు పాల్గొన్నారు.

# బిజెపి కి మద్దతు నిలవండి...మున్సిపాలిటీల అభివృద్ధికి పాటుపడండి

- బిజెపి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్..
- బిజెపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి...
షాద్ నగర్ మున్సిపాలిటీని అభివృద్ధి వైపు నడపండి..
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..
- బిజెపి అభ్యర్థుల నామినేషన్ ర్యాలీ..
- భారీగా తరలి వచ్చిన బిజెపి శ్రేణులు..

నీలగిరి వార్త ప్రతినిధి

షాద్ నగర్ 30/01/2026



మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ఈరోజు షాద్ నగర్ మున్సిపాలిటీలో బిజెపి అభ్యర్థుల నామినేషన్ ర్యాలీ భారీగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా బిజెపి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్, బిజెపి రాష్ట్ర నాయకులు ప్రకాష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, దేపల్లి అశోక్ గౌడ్, వెంకటేష్ గుప్త, మహేందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, అముడాపురం నర్సింహా, ప్యాట అశోక్, వంశీ కృష్ణ, హరి భూషణ్, మల్చలం మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ భూపాల్ మాట్లాడుతూ...గత ప్రభుత్వాలు అబద్ధపు హామీలతో ప్రజలను పూర్తిగా మోసం చేసారని మండిపడ్డారు. మున్సిపాలిటీల అభివృద్ధి లో గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని విమర్శించారు. గత పదకొండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు మద్దతు ఇచ్చి, మున్సిపాలిటీ అభివృద్ధి కి సహకరించండి అని అన్నారు.

ఈ సందర్భంగా

నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...

మున్సిపాలిటీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని, గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వైఫల్యం చెందాయని అన్నారు. నిరుద్యోగ యువత ను, మహిళలను, కార్మికులను, బడుగు బలహీన వర్గాల ప్రజలను మోసం చేసిన పార్టీలు కాంగ్రెస్ బీఆర్ఎస్ అని అన్నారు. ఆ రెండు పార్టీలు ఒకటేనని, ఆ రెండు పార్టీ లను ప్రజలు నమ్మవద్దని, ప్రజలు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి, షాద్ నగర్ మున్సిపాలిటీని అభివృద్ధి పదం లో నడపాలని కోరారు.ఈ సందర్బంగా అందె బాబయ్య మాట్లాడుతూ...అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధి యే బిజెపి లక్ష్యమని, మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు మద్దతు ఇచ్చి వికసిత్ భారత్ లో మన వంతు కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయ కురుమయ్య, మోటె శ్రీనివాస్, ఎన్ ప్రవీణ, ఎంకనోళ్ల వెంకటేష్, విట్యాల నర్సింలు, బిజెపి మండల అధ్యక్షులు చిట్యం లక్ష్మీకాంత్ రెడ్డి, పిట్టల సురేష్, రొల్లు రాధిక, పోటీ చేసే అభ్యర్థులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన శెట్టిపల్లి ప్రజాప్రతినిధులు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి

శెట్టిపల్లి సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శెట్టిపల్లి గ్రామ ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించడంతో పాటు, ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పాల్గొన్న ముఖ్యులు:

ఈ సమావేశంలో శెట్టిపల్లి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న పలువురు నాయకులు పాల్గొన్నారు: అట్టెం శ్రీనివాస్ (గ్రామ సర్పంచ్) మన్నే బాలయ్య (ఉప సర్పంచ్) అంజా గౌడ్, ఆంజనేయులు (వార్డు మెంబర్లు) – కిష్టగౌడ్ (గ్రామ కమిటీ అధ్యక్షులు) – శివ యాదవ్ (యూత్ అధ్యక్షులు)ఈ సందర్భంగా గ్రామంలోని పెండింగ్ పనులు మరియు రాబోయే అభివృద్ధి పథకాల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు.



# విజయమే లక్ష్యం ఎమ్మెల్యేను కలిసిన 8వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి సిద్ధి శ్రీధర్ గుప్తా

నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి

స్థానిక ఎన్నికల రణక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ తన జోరును పెంచింది. 8వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా తన నామినేషన్‌ను విజయవంతంగా దాఖలు చేసిన అనంతరం, యువ నాయకుడు సిద్ధి శ్రీధర్ గుప్తా స్థానిక ఎమ్మెల్యేను మర్యాదపూర్వకలగా కలుసుకున్నారు. ఎమ్మెల్యే మదన్ కృతజ్ఞతలు తెలుపడం జరిగింది .ఆత్మీయ పలకరింపు – గెలుపుపై ధీమా నామినేషన్ ప్రక్రియ ముగించుకుని నేరుగా ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్న శ్రీధర్ గుప్తా. ఎనిమిదవ వార్డ్ అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. పెద్దల ఆశీస్సులు ఎమ్మెల్యే శ్రీధర్ గుప్తాను ఆత్మీయంగా అభినందిస్తూ, ఎన్నికల్లో గెలుపు దిశగా దిశానిర్దేశం చేశారు. ఐక్యత చాటుతూ కార్యకర్తల సమక్షంలో జరిగిన ఈ భేటీ, పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. అభివృద్ధి నినాదం: 8వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, ఎమ్మెల్యే సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీధర్ గుప్తా ఈ సందర్భంగా వెల్లడించారు."కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో 8వ వార్డ్ ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంటాను. ప్రతి గడపకూ సంక్షేమ పథకాలను చేరవేస్తాను."౧ అని సిద్ధి శ్రీధర్ గుప్తా తెలిపారు.



నీలగిరివార్త
సంపాదకీయం

# వాస్తవ పరిస్థితులను బడ్జెట్ గుర్తించేనా?

ఏటేటా బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వే ప్రవేశ పెట్టడం, దానిపై పెద్దగా పట్టింపు లేకుండా బడ్జెట్ ప్రవేశ పెట్టడం..తూతూ మంత్రంగా సాగిపోతోంది. దేశంలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ ప్రతిపాదనలు రావడం లేదు. మూడో ఆర్థిక శక్తిగా ఎదగాలన్న మాటలకు చేతలకు పొంతన లేకుండా పోతోంది. నిజం చెప్పాలంటే ప్రజలను మభ్యపెట్టడబం తప్ప, వాస్తవాలను పాలకులు గ్రహించడం లేదు. ప్రపంచ ఆర్థిక మాంద్యం తరుముకు వస్తున్న వేళ దేశీయంగా దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. యువతకు చేతినండా పిన కల్పించడం, ధరలను అదుపు చేయడం, నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడం వంటి చర్యలను గుర్తించడం లేదు. అమెరికా వీసాల కట్టడితో మనదేశం నుంచి వెళుతున్న నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. అక్కడా ఉద్యోగాల కల్పన అన్నది భ్రమగా మారింది. ప్రపంచంలో డాలర్ పతనం ప్రారంభం అయ్యింది. ఈ ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడింది. ట్రంప్ సుంకాల కారణంగా మాన మార్కెట్లు కుదేలవుతున్నాయి. దీనిపైనా ముందస్తు వ్యూహం ఉండాలి. చెప్పాలంటే ప్రతికూల పరిస్థితుల్లో దేశం ముందుకు వెళ్లే ప్రయత్నాలు సాగాలి. మన ఉత్పత్తులను మనం ఉపయోగించే పరిస్థితి రావాలి. దేశంలోని యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా వస్తూత్పత్తిని పెంచుకోవచ్చు. ధాన్యం దిగుబబడులకు అనుగుణంగా మార్కెట్ లేదు. ఇవన్నీ కూడా బడ్జెట్‌లో ఎప్పుడూ చర్చించడం లేదు. ప్రస్తుతం అంటే ఫిబ్రవరి1న ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో చర్చిస్తారా అన్నది చూడాలి. మనకున్న సహజ వనరులను, మానవనరులను ఎలా జోడించి వినియోగించుకోగలమో అన్న ప్రణాళిక లేకుండా బడ్జెట్ ప్రతిపాదనలు సాగుతున్నాయి. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని పరితపిస్తున్న భారత్ ఒకవైపు అవకాశాలు, మరోవైపు ముప్పులు పొంచివున్నట్లు జాతీయ ఆర్థిక సర్వే అభిప్రాయపడింది. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న పరిస్థితుల్లోనూ భారత్ వచ్చే ఆర్థిక సంవత్సరంలో 7.4 శాతం వృద్ధిరేటు సాధిస్తుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ముఖ్యంగా ప్రపంచాన్ని ఊపేస్తున్న ఏఐ విప్లవాన్ని అందిపుచ్చుకుంటే అమెరికా తర్వాత అత్యధిక ఏఐ లిటరేట్స్ ఉన్న భారతదేశం జీడీపీ పరంగా ఎక్కడికో వెళ్లిపోతుందని అంచనా వేస్తోంది. కంపెనీలన్నీ ఏఐ రంగంలో లక్షల కోట్ల డాలర్ల పెట్టుబడులు కుమ్మరించిన నేపథ్యంలో ఏమైనా తేడా వస్తే మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 2008 తరహా సంక్షోభంలో కూరుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇలా జరిగే అవకాశం 10 నుంచి 20 శాతం వరకు ఉందని, దాన్ని విస్మరించలేమని చెప్పింది. అదే జరిగితే మనుగడ పోరాటంలో భాగంగా మహామహా ఐటీ కంపెనీలు పెట్టే బడ్జెట్ కోతల్లో ప్రధానంగా సమిధలయ్యేది భారతీయవైట్ కాలర్ ఉద్యోగులేనని హెచ్చరించింది. ఏఐ అమల్లోకి వచ్చిన 2022 నుంచే రొటీన్ ఉద్యోగాల కోతలు మొదలయ్యాయని, ఆర్థిక సంక్షోభం ఖాయమైతే తీవ్రత ఊహించలేని విధంగా ఉంటుందని అప్రమత్తం చేసింది. కేంద్రం ఏఐ ఆర్థిక మండలిని ఏర్పాటు చేసి, ఉద్యోగాలను కాపాడుకొనే మార్గాలను అన్వేషించాలని పిలుపునిచ్చింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంటులో ఎకనామిక్ సర్వేను ప్రవేశ పెట్టారు. దీని ప్రకారం.. 2026-27 ఆర్థిక సంవత్సరం లో భారతదేశపు ఎకానమి 6.8 శాతం నుండి 7.2 శాతం మధ్య వృద్ధి చెందుతుందని అంచనా వేశారు. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం స్థిరంగా దూసుకుపోతుండటం విశేషం. మన దేశ సంభావ్య వృద్ధి రేటు సుమారు 7 శాతంగా ఉంటుందని సర్వే పేర్కొంది. దేశీయ డిమాండ్.. వృద్ధికి వెన్నెముక ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులు కొంత ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, భారతదేశం అంతర్గత బలాలు ఆర్థిక వ్యవస్థను కాపాడుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం పెరగడం, వ్యవసాయ రంగం మెరుగైన ప్రదర్శన కనబరచడం వృద్ధికి ప్రధాన కారణాలుగా మారాయి. అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. ప్రభుత్వం చేపట్టిన పన్ను హేతుబద్ధీకరణ చర్యల వల్ల సామాన్యుడి చేతిలో ఖర్చు పెట్టడానికి ఎక్కువ డబ్బులు మిగులుతున్నాయని, ఇది దేశీయ మార్కెట్లో వస్తువుల డిమాండ్ పెరగడానికి దోహదపడిందని సర్వే విశ్లేషించింది. అయితే అంతర్జాతీయ మార్కెట్లలో వచ్చే ఒడిదుడుకులను తట్టుకోగలిగేంత పటిష్టమైన బఫర్స్ భారత్ వద్ద ఉన్నాయని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేసింది. ఆర్థిక క్రమశిక్షణ పాటించడం వల్ల విదేశీ పెట్టుబడులు కూడా ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొంది. సవాళ్లు , భవిష్యత్తు అంచనాలు వృద్ధి రేటు బాగున్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ట్రేడ్ ఫ్రాగ్మెంటేషన్, ఆర్థిక రంగంలో నెలకొన్న సున్నితమైన పరిస్థితులపై సర్వే హెచ్చరించింది. గ్లోబల్ మార్కెట్లలో వచ్చే మార్పులు మనపై కొంత ఆలస్యంగా ప్రభావం చూపే అవకాశం ఉందని, కాబట్టి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు , స్థిరమైన స్థూల ఆర్థిక విధానాలు మన దేశాన్ని ప్రపంచ ఆర్థిక పటంలో అగ్రస్థానంలో నిలుపుతాయని ఎకనామిక్ సర్వే ఆశాభావం వ్యక్తం చేసింది. విద్యార్థులు ఏఐని విచ్చలవిడిగా వాడటం వల్ల ఆందోళన, కుంగుబాటు పెరిగి సమస్యను పరిష్కరించే సామర్థ్యాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. మొత్తంగా ఆర్థిక సర్వే ఆశాజనక సూచనలు చేసినా, క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధ పరిస్థితి ఉంది. నిరుద్యోగం తాండవిస్తోంది. పేదరికం ఇంకా పెరుగుతోంది. వీటిని సమీక్షించాల్సిన అసవరం ఉంది. ఆ మేరకు బడ్జెట్‌లో ప్రతిపాదనలు రావాలి. సమస్యలను చర్చించి, అధిగమించే ప్రయత్నాలు చేపట్టాలి. అప్పుడే ఆర్థికంగా దేశం బలోపేతం కాగలదు.

## ఒడ్డెరాజుల కళా నైపుణ్యం

# ‘సింహాచల దేవాలయం’



శ్రీ సింహాచల క్షేత్రంలో ఈనాడు మనకు కనిపిస్తున్న ఆలయ స్వరూపం,దాని నిర్మాణ విశేషాలు,నిర్మాణము చేసిన మహనీయులు ఒక పరిశీలన గురించి తెలుసుకోవాలి ప్రపంచ చరిత్రకారులు.ఒడ్డెరాజుల చరిత్ర,సంస్కృతి,సంప్రదాయాలు మేధావి వర్గం ఆలోచన చేయాలి.నిక్కచ్చిగా ఉన్న చరిత్రను కాల గర్భంలో కలిపేసి పుక్కిటి పురాణాల చరిత్రలను లోకానికి పరిచయం చేసారు.ఒడ్డెరాజుల పరిపాలన ప్రపంచంలో తిరుగులేని చరిత్రను తిరగ రాసుకున్నారు.ఇంతటి గొప్ప తెలుగు రాజులు పాలన మరెక్కడా చూడలేరు.అలాంటి వాతిలో శ్రీ సింహాచల క్షేత్రం చాలా అపురూపమైనది,అబ్బురమైనది,విలక్షణమైన క్షేత్రం.సింహగిరి పడుకున్న సింహంలా బాసిస్తున్న పర్వతం.ఇక్కడ ప్రకృతి రమణీయకత నాన్యత్ర దర్శనీయం.ఇక ఆలయం మాటకొస్తే జిలుగుకు సింహాచలం అని పూర్వ వ్యవహారం.జిలుగు మువ్వంపు శిల్పాల కానాచి సింహాచలం.ప్రస్తుతం మనకు దర్శనమిస్తున్న ఆలయం క్రీస్తు శకం 1268వ సంవత్సరంలో సూర్యవంశ వడియరాజు లాంగుల నరసింహ దేవగజపతి ఆజ్ఞ మేరకు, ఆఖ్యాయీ సేనాపతి నేతృత్వంలో విమానం,కలశ స్థాపన,ముఖ మండపం, నాట్య మండపం,తిరుచుట్టు మాల్యా నిర్మాణం పూర్తి చేసినట్టు ఆలయ కుడ్యాలపై ఉన్న శాసనాల్లో 55వ స్తంభంపై చెక్కిన శాసనం ద్వారా తెలియ వస్తుంది. ఈ నిర్మాణం పూర్తి చేసి కలశాభిషేకం చేసిన మహనీయులు ఆఖ్యాయీ సేనాపతి తనకు నియమించిన కార్యమును పూర్తి చేసిన శుభ సందర్భంగా 45 గంధ మాడలు శ్రీవారి భండారనికి సమర్పిస్తూ వాటిని ఎలా ఎలా వినియోగించాలో నిబంధనలను కూడా చేశారు. ఈ శాసనం శ్రీవారు బండారానికి ఎడమ వైపున ఉన్న ఉన్న స్తంభంపై ఉంది.

### ఆలయ నిర్మాణం కళ నైపుణ్యం

ఈనాడు మనందరం దర్శిస్తున్న అద్భుతమైన ఆలయాన్ని నిర్మాణాన్ని సంకల్పించిన శ్రీ వీర నరసింహాదేవ గజపతి, ఆలయాన్ని తన ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్మింప చేసిన ఆఖ్యాయీ సేనాపతినీ ఆలయ నిర్మాణం పూర్తయి కలిసాభిషేకం చేసిన తిథి అయిన కార్తీక శుద్ధ పంచమి తిథి నాడు తలుచుకోవడం మన కనీస ధర్మంగా భావిస్తూ ఇంత అపురూపమైన శిల్ప సంపదను మనకు అందించిన శ్రీ వీర నరసింహునుకి మనమంతా స్మరించుకోవాలిసిన అవసరం ఉంది.కార్తీక శుద్ధ పంచమి తిధిని ప్రస్తుత ఆలయ శిల్పకళా నైపుణ్యంకు వీర శ్రీ నరసింహదేవ గజపతి వారి గురించి కొన్ని విశేషాలు తెలుసుకుందా!..వీర శ్రీ లాంగుల నరసింహ గజపతిరాజు 1238 నుంచి 1264 వరకు కళింగ రాజ్య పాలన చేశారు.తన పాలనా కాలంలో వీరు తీసుకున్న నిర్ణయాలు చర్యల వలన 400 సంవత్సరాల పాటు కళింగ రాజ్యం విదేశీయుల హస్తగతం కాకుండా ఉంది.వారి ఆస్థాన పండితులైన విద్యాధర పండితులు వారిని కీర్తిస్తూ యవనబని బల్లవ,హం వీరమని మర్దక,దుర్గా పుత్ర, పురుషోత్తమ పుత్ర అని సంబోధించారు.తురుష్క దండయాత్రలు నిర్జించి, బెంగాల్ నవాబులు దించి సువిశాలమైన సుసంపన్నమైన కళింగ సామ్రాజ్యాన్ని వారు స్థాపించారు.తురుష్కుల పై విజయానికి చిహ్నంగా కోణార్క్ దేవాలయాన్ని 1258 లో వారు నిర్మాణం కావించారు.

వీరు శ్రీకూర్మ దేవాలయాన్ని కూడా నిర్మాణం కావించారు. గజపతి బిరుదులు వహించిన మొట్టమొదటి చక్రవర్తి కాకతీయ గణపతి దేవునితో చేసిన యుద్ధం వారి చివరి యుద్ధం తన తండ్రి కాలం నుంచి ఉన్న సరిహద్దు సమస్యను పరిష్కరించి తన తండ్రి ఆనంగ భీముని కాలములో కాకతీయుల వశమైన భూభాగాన్ని దక్కించుకుని గోదావరి తీరాన్ని కళింగ సామ్రాజ్య సరిహద్దుగా చేసుకున్నారు.

### ఒడ్డెరాజులు దేవాలయ నిర్మాణాల ఔన్నత్యం

కాకతీయుల యుద్ధం తరువాత శ్రీకూర్మం సింహాచలం దేవాలయం సందర్శన కావించారు.అప్పటికే నిర్మాణమై దివ్య క్షేత్రంగా భాసిల్లుతున్న సింహాచలానికి విమాన నిర్మాణానికి ఆజ్ఞలు ఇచ్చి నిర్మాణ పర్యవేక్షణ కావించారు.1264 సంవత్సరంలో వారి చివరి శాసనం శ్రీకూర్మం దేవాలయంలో లభించింది.వారి తుదిశ్వాస సింహాచలంలో విడిచారని,వారి వారసుడు భాను దేవుని పట్టాభిషేకం సింహాచలంలో జరిగిందని కొన్ని ఆధారాలు మనకు తెలియజేస్తున్నాయి.1264 మే నెలలో వారి అంత్యక్రియలు భాను దేవుని పట్టాభిషేకం జరిగిందని తెలియ వస్తుంది.అప్పుడే రామాలయ నిర్మాణం ప్రారంభం అయ్యింది.వీర నరసింహ గజపతి జీవించి ఉన్నప్పుడు చాలావరకు పూర్తయిన నిర్మాణాన్ని భానుదేవులు పూర్తి చేశారని, 1268 సంవత్సరానికి ఇప్పుడు మనం కనిపిస్తున్న దేవాలయం నిర్మాణాలు అందుబాటులోకి వచ్చాయని తెలుస్తోంది.ఎన్నో మహా యుద్ధాలు చేసి, మహోన్నత నిర్మాణాలు కావించిన మహనీయుడు, సింహాచల దేవాలయ పునర్నిర్మాణధనుడు శ్రీ వీర నరసింహదేవా గజపతి వారిని దేవాలయ పునర్నిర్మాణ వార్షికోత్సవ సందర్భంగా గుర్తు చేసుకోవడం మనందరి కనీస బాధ్యత.త్రిక లింగాధిపతి,త్రిమత అనువర్తి అయినా నరసింహుని సేవలో తరించి సింహాచలానికి తన్నుతాను సమర్పించుకున్న నరసింహ గజపతి శతదా స్మరణీయుడు.

‘నమో నారసింహా! సింహగిరి నరహరి నమో నమో దయానిధి’

# రైతు ఆధారిత వ్యవసాయం ‘కార్తులు’ ప్రాధాన్యతలు

## కార్తుల వైశిష్ట్యం రైతు వ్యవసాయం ప్రాముఖ్యత



ఉపగ్రహ సమాచారం అందుబాటులో లేని కాలంలోనే నిత్యపరిశీలనతో వాతావరణాన్ని అంచనా వేస్తూ వ్యవసాయం చేశారు రైతులు. ఏడాది 27 నక్షత్రాలను 27 కార్తెలుగా (ఒక కార్తె సుమారు 14 రోజులు ఉంటుంది) విభజించి ఆయా కార్తెల్లో వాతావరణం తీరు, దానికనుగుణంగా చేయాల్సిన, చేయకూడని పనులను సామెతలుగా చెప్పారు.ఈ కార్తెలలోని వర్షపాతాన్ని బట్టి ఆ ఏడు అతివృష్టా, అనావృష్టా లేక సామాన్యమా చెప్పగలిగేవారు. తొలకరి వానలు మృగశిరబికార్తె (సుమారు జూన్ 8- 21)లో ప్రవేశిస్తాయి.మృగశిర కురిస్తే ముంగిళ్లు చల్లబడతాయి.మృగశిర చిందిస్తే మిగిలిన కార్తులు కురుస్తాయి. మృగశిర వర్షిస్తే మఖ గర్జిస్తుంది.మృగశిరలో తొలకరి వర్షిస్తేనే మఖలో వర్షాలు పడతాయి,మృగశిర చిందిస్తే ముసలెద్దు రంకె వేస్తుంది,మృగశిరలో వేసిన పైరు మేలు చేస్తుంది” తదితర సామెతలు సేద్యంలో మృగశిర ప్రాధాన్యాన్ని చెబుతాయి.ఆరుద్ర (జూన్ 22- జూలై 5) కార్తెలో వర్షాలు ఎక్కువ పడడం పంటకు చాలా అవసరం.ఆ అవసరాన్ని తెలిపేవే “ఆరుద్ర వాన అదను వాన,ఆరుద్ర కురిస్తే దారిద్ర్యం ఉండదు, ఆరుద్రకార్తె విత్తనానికి అన్నం పెట్టిన ఇంటికి చెరుపు లేదు, ఆరుద్రలో అడ్డెడు చల్లితే సులువుగా పుట్టెడు పండుతాయి” లాంటి సామెతలు.తరువాత కార్తెలు పునర్వసు (జూలై 6- 19) పుష్యమి (జూలై 20- ఆగష్టు 02). “పునర్వసు,పుష్యములు వర్షిస్తే పూరెడుపిట్ట అడుగైనా తడవదు” సామెత ఆ రోజుల్లో వానలు తక్కువ అనే అంశాన్ని తెలుపుతుంది.ఆపై వచ్చే ఆశ్లేష కార్తె(ఆగష్టు 3- 16)లో నాన్పుడు వర్షం కురుస్తుంది. నాట్లు కూడా త్వరగా సాగుతాయి.అధిక వర్షం సాగు పనులకు ఆటంకం కలిగిస్తుంది. అరికాలు తడి అయ్యేంత వర్షం నాట్లకు అనుకూలం.అందుకే “ఆశ్లేషలో ఊడిస్తే అడిగినంత పంట,ఆశ్లేషలో అడుగునకొక చినుకు అయినా అడిగినన్ని పండలేను అందట వరి. ఆశ్లేషలో అడ్డెడు చల్లడం మేలు” మొదలైనవి ఆశ్లేష కార్తెకు సంబంధించిన సామెతలు.మఖ (ఆగష్టు 17- 30) శ్రావణంలో వస్తుంది. వానలు ఎక్కువ. “మఖలో మానెడు చల్లడం కన్నా ఆశ్లేషలో అడ్డెడు చల్లడం మేలు,మఖలో చల్లిన విత్తనాలు మచ్చలు కనబడతాయి,మఖ ఉరిమితే వెదురు మీద కర్రయినా పండుతుంది” లాంటివి ఈ కార్తెలో చేయాల్సిన వ్యవసాయ పనుల గురించి తెలియచేస్తాయి. ముందు వచ్చే కార్తెలలో వర్షాలు అంతగా కురవక పోయినా వర్ష ఋుతువులో వచ్చే మఖ,పుబ్బ (ఆగష్టు 31- సెప్టెంబరు 13) కార్తెలలో తప్పక కురవాలి.లేకపోతే క్షామం తప్పదు. “మఖ పుబ్బలు వరుపయితే మహా ఎత్తయిన క్షామం,మఖలో పుట్టి పుబ్బలో మాడినట్లు” (పుట్టగొడుగులు మఖలో పుట్టి పుబ్బలో మాడిపోతాయి.ఏదైనా స్వల్పకాలంలోనే అణగిపోతే దీనిని వాడతారు) సామెతలు దీన్ని సూచిస్తాయి. “పుబ్బలో చల్లడం దిబ్బ మీద చల్లినట్లే” అనేది పుబ్బలో విత్తడం మంచిది కాదని చెబుతుంది.

### ఉత్తర చూసి ఎత్తరగంప

ఉత్తర కార్తె సెప్టెంబరు మధ్యలో వస్తుంది. ఖరీఫ్ పంట ఒకదశకు చేరుతుంది.ఈ కార్తె ప్రవేశించే నాటికి వానలు సరిగా పడకపోతే సాగు కష్టం అని చెప్పడమే ఈ సామెత ఉద్దేశం. దీన్ని సూచించేందుకే గంపను ఎత్తి పక్కన పెట్టమని చెప్పారు జానపదులు.ఉత్తరలో వరి నాటడానికి ఆలస్యం అవుతుంది.వేరుశనగ,సజ్జ, పప్పు ధాన్యాలు కూడా ఈ కార్తెలో విత్తకూడదు.జొన్న మాత్రం కొన్ని ప్రాంతాలకు అనుకూలం.ఉలవ అన్ని ప్రాంతాలలో చల్లడానికి మంచి అదును. అందుకే “ఉత్తర పదును ఉలవకే అదును” అనే సామెత పుట్టింది. “ఉత్తర ఉరుము తప్పినా, రాజుపాడి తప్పినా, చెదపురుగుకి రెక్కలొచ్చినా కష్టం,విశాఖ చూసి విడవర కొంప, ఉత్తర హస్తలు వృష్టికి ప్రమాణం” లాంటి సామెతలూ ఇలాంటివే.ఉత్తర తరువాత వచ్చేది హస్త (సెప్టెంబరు 27- అక్టోబర్ 11). ఆశ్లేషలో నాటిన వరిపంట హస్తకార్తె వచ్చే సరికి అనాకుపొట్ట దశకు వస్తుంది. చిత్తకార్తెలో (అక్టోబరు 11- 23) చిరుపొట్ట వస్తుంది.వెన్ను చిరుపొట్టతో ఉంటుంది. ఈ సమయంలో నీరు చాలా అవసరం.అప్పుడు వర్షం లేకపోతే పంట చేతికి రావడం కష్టం. “హస్త కురవక పోతే విత్తినవాడూ,విత్తని వాడూ ఒక్కటే,హస్తకు అనాకుపొట్ట, చిత్తకు చిరాకు పొట్ట,హస్త చిత్తలు ఒక్కటైతే అందరి సేద్యం ఒక్కటే, చిత్త కురిస్తే చింతలు కాస్తాయి,చిత్త స్వాతులు కురవకపోతే చిగురుటాకులు మాడిపోతాయి” లాంటి సామెతలు చాలా ఉన్నాయి.

### “యథా చిత్త తథా స్వాతి”

చిత్తలో వర్షం ఎలా ఉంటుందో, స్వాతిలో కూడా అలాగే ఉంటుంది.ఈ కార్తెలో సాధారణంగా గాలివానలు వస్తాయి. “స్వాతివాన చేనుకు హర్షం (మెట్ట ప్రాంతం), చిత్త చిత్తగించి, స్వాతి చల్లచేసి,విశాఖ విసరకుంటే వీసానికి పుట్టెడు పండుతాననంటుంది జొన్న” లాంటి సామెతలు తెలుగులో ఎన్నో ఉన్నాయి.విశాఖ కార్తె వచ్చేప్పటికి వరి కోతకు సిద్ధంగా ఉంటుంది.వర్షం అవసరం ఉండదు.ఈ అనుభవంతో వచ్చిన సామెత “విశాఖ కురిస్తే పంటకు విషమే” .అయితే మఖ, పుబ్బల్లో చల్లిన ఆముదాలు విశాఖలో పొట్టమీద ఉంటాయి.అప్పుడు వాటికి వర్షం అవసరం. అందుకే “విశాఖ వర్షం ఆముదాలకు హర్షం” ! ఇక భరణి (ఏప్రిల్ 27- మే 10),కృత్తిక (మే 11- 24),రోహిణి (మే 25- జూన్ 7)లపై “భరణి కురిస్తే ధరణి పండును,కృత్తికలో విత్తితే కుత్తుకలు నిండవు,రోహిణిలో విత్తితే రోటిలో విత్తినట్లే” లాంటివి రైతుల ప్రకృతి పరిశీలనా దృష్టికి నిదర్శనాలు. ఊరిముందరి చేను,ఊళ్లో వియ్యం అందిరావు.ఊరికి సమీపంలో చేను ఉంటే ఊళ్లో ఉండేవారు,వచ్చిపోయే వారు,పశువుల బెడద.ఇంత కష్టం ఉంటుంది. ఇక ఊళ్లో వియ్యం సంగతి.భార్యా భర్తలిద్దరిది ఒకే ఊరయితే ఆ ఇంట్లో విషయం ఈ ఇంట్లో,ఈ ఇంట్లో విషయాలు ఆ ఇంట్లో తెలిసి సంసారం ఇబ్బందికరంగా సాగుతుంది.ఈ సామెత పుట్టుకకు కారణం ఇదే. “కర్ణునితో భారతం సరి. కార్తీకంతో వానలు సరి’. ఫాల్గుణమాసపు వాన పది పనులకు చెరుపు” ఇలా ఎన్నో సామెతలు జీవితానుభవం నుంచి పుట్టాయి.వందల ఏళ్లుగా ఈ విజ్ఞానం రైతులకు దారిదీపంగా నిలిచింది. ఇప్పుడు ఈ విజ్ఞానం రూపుమాసి పోతోంది. ఇప్పటి వారికి చాలా సామెతలు, ముఖ్యంగా వ్యవసాయ పనులకు సంబంధించినవి తెలియవు. వీటిని పాఠ్యప్రణాళికలో భాగం చేయాలి.అప్పుడే మనదైన విజ్ఞానం ముందుతరాలకు భద్రంగా అందుతుంది.

# సుప్రియ పిళ్ళై స్ కిచెన్ గ్రాండ్ ఓపెనింగ్





## - ప్రారంభించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ నీలగిరి వార్త :-**

సినీ నటి, మిస్ ఇండియా సౌత్ విన్నర్, సోషల్ వర్కర్ అండ్ ఫౌండర్ సుప్రియ పిళ్ళైఏర్పాటు చేసిన సుప్రియ పిళ్ళైస్ కిచెన్ గ్రాండ్ ప్రారంభోత్సవం చైతన్యపురి లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై కిచెన్ గ్రాండ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విశిష్ట అతిధులుగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త , చైతన్యపురి కార్పొరేటర్ రంగ నర్సింహా గుప్త , సీనియర్ కాంగ్రెస్ లీడర్ మందుల సూర్య కిరణ్ ,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి , బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పగిండ్ల శ్రీనివాస్ రెడ్డి , భవాని ప్రవీణ్ కుమార్ ,యాద శంకర్, తోట మహేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, ఒగ్గు బీరప్ప, రవి ముదిరాజ్, బొగ్గారపు శరత్ చంద్ర , బొగ్గారపు వరుణ్ , కిచెన్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అను గుణంగా భోజన సదుపాయాల ఏర్పాటు ప్రజలకు మరింత చెరువుగా అయ్యిందని , అలాగే ఎల్బీనగర్ , దిల్సుఖ్ నగర్ , కొత్తపేట దగ్గరలో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సుప్రియ పిళ్ళైస్ కిచెన్ ద్వారా మంచి నాణ్యతతో కూడిన భోజనం , 4ఏఎం బిర్యానీ సదుపాయాలు కల్పించి తక్కువ ధరలతో అందించడం చాల సంతోషకరమని అన్నారు. అలాగే ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ , చైతన్యపురి కార్పొరేటర్ రంగ నర్సింహా గుప్త మాట్లాడుతూ నిత్యం రద్దీ గల ప్రాంతం , వ్యాపారులకు , చిరువ్యాపారస్తులకు, కార్మికులకు, వివిధ రకాల అయిన ప్రజలకు మంచి నాణ్యతతో కూడిన భోజనం అందించడం అది కూడా తక్కువ రేట్లకే అందించడం చాల గొప్ప విషయం అని అన్నారు. నూతనంగా ప్రారంభించిన సుప్రియ పిళ్ళైస్ కిచెన్ గ్రాండ్ మరింతగా అభివృద్ధి చెందాలని వారికి పలువురు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. 4ఏఎం బిర్యానీ, వెజ్ మీల్స్, నాన్ వెజ్ మీల్స్ అలాగే విభిన్న రకాల రుచులతో ప్రత్యేకమైన ఆఫర్స్ తో మీ ముందుకు వస్తుందని సుప్రియ పిళ్ళైస్ కిచెన్ గ్రాండ్ నిర్వాహకురాలు సుప్రియ పిళ్ళైస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హోటల్ నిర్వాహకులు కంటెంట్ క్రియేటర్, కో ఫౌండర్ రాజా పిళ్ళై, ఫిలిం యాక్టర్, కో ఫౌండర్ కానుకుంట్ల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక పీఠం పై బిఅరెస్ జెండా ఎగురవేస్తాం

## - మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూరు, జనవరి 30 నీలగిరి వార్త :**

పురపాలక పీఠం పై బిఅరెస్ జెండా ఎగురవేస్తాం అని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం సాయిపూర్ నుండి పురపాలక కార్యాలయం వరకు పెద్దసంఖ్యలో ర్యాలీగా 9,10వ వార్డుల నుండి పట్లోళ్ల దీప,పట్లోళ్ల నర్సింహులు రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి పైలెట్ రోహిత్ రెడ్డి ,పార్టీ మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు పంజుగల శ్రీశైల్ రెడ్డి ముఖ్య అతిగా పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్ సీనియర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కోట్రికే విజయలక్ష్మి, నాయకులు శ్రీనివాస్ చారి తదితరులు ఉన్నారు. తాండూరు పురపాలక పీఠం బిఅరెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని 36 వార్డులలో అత్యధిక స్థానాలలో గులాబీ జెండాను ఎగరేసి బీఅరెస్ పార్టీ బలపరిచిన చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నర్సింహులు సారధ్యంలో మున్సిపల్ పీఠం కైవసం చేసుకుంటామని పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు.




# క్యాట్ ఫలితాలలో శ్రీ చైతన్య ఆదిభట్ల విద్యార్థుల ప్రభంజనం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (జనవరి 30):**

ఆదిభట్లలోని శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్ విద్యార్థులు క్యాట్ ఫలితాలలో అద్భుతమైన ఫలితాలు సాధించారని దిల్సుఖ్నగర్ శ్రీ చైతన్య విద్య సంస్థల ఏజీఎం వెంకట్ రెడ్డి తెలియజేశారు. గత సంవత్సరం 2025 డిసెంబర్ నెలలో దేశవ్యాప్తంగా జరిగిన క్యాట్ నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ పరీక్షల్లో 251 మంది విద్యార్థులుఉత్తమ ప్రతిభ కనబరిచి నగదు బహుమతిని సాధించారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులకు నగదు బహుమతితో పాటు బంగారు పతకాలు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ మాట్లాడుతూ ఎలాంటి పోటీ పరీక్షలు అయినా శ్రీ చైతన్య విద్యార్థులు ముందుంటారని తెలియజేయడానికి ఈ ఫలితాలే నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రవీందర్ రెడ్డి అకాడమిక్ కోఆర్డినేటర్స్ పుల్లారావు, రవికుమార్, ప్రిన్సిపల్స్ సతీష్ హుస్సేన్, వైస్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ ,వాహిని, డీన్లు మహిపాల్ రెడ్డి, సాయి కుమార్ ,ఇన్చార్జిలు రమేష్ ,యాదగిరి ,శ్రీనివాస్ ,సుధాకర్, ఒలంపియాడ్ ఇంచార్జ్ శ్రీశైలం ఏవోలు వెంకటేశం, ఇస్మాయిల్, విద్యార్థినీ విద్యార్థులు ,తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో కిట్టుయాదవ్ ఆధ్వర్యంలో మల్లన్న కళ్యాణ మహోత్సవం

## - పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మాదాపూర్ మల్లన్న దేవాలయంలో మల్లన్న కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది బ్యాండ్ మేళాలతో ఊరేగింపు బోనాల దీపాల ఊరేగింపు మల్లన్న భక్తుల సిగాలతో గొప్ప ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఐలేష్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుమార్ యాదవ్ ముదిరాజ్ సంఘం నాయకులు శంకర్ ముదిరాజ్ మల్లన్న కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు చేసి భోజన తాంబూలాలు స్వీకరించి తరించడం జరిగింది. మల్లన్న కళ్యాణం గొప్ప ఊరేగింపుతోజరపడం విశేషం. అగ్నిగుండాలు తయారు చేయడం ఊరేగింపులు పూజలు , అనేక కళ్యాణ కార్యక్రమాలు ధూమ్ ధామ్ గా చేయడం భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. మల్లన్న కళ్యాణ వైభవంగా జరిగిన కార్యక్రమంలో ముద్దం కుటుంబ సభ్యులు యాదయ్య యాదవ్, ఐలేష్ యాదవ్, చైర్మన్ కిట్టు యాదవ్ తో పాటు బేరీ రామచంద్ర యాదవ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఐలేష్ యాదవ్ కాంటెస్టెడ్ కార్పొరేటర్బోయిని మహేష్ యాదవ్,



దొంతిపోయిన శ్రీనివాస్ యాదవ్, దర్గా ప్రవీణ్ యాదవ్, నార్సింగ్ మధు యాదవ్, చందానగర్ రాజు యాదవ్ కుమార్ యాదవ్ శంకర్ ముదిరాజ్ ఆర్కే సాయన్న ముదిరాజ్ బిల్డర్ ప్రసాద్ యాదవ్, చందానగర్ రాజు యాదవ్, ఒగ్గు కళాకారులు బృందంపెద్దలు యాదవ సమాజం మహిళలు యువత రాష్ట్ర బీసీ నాయకులు ప్రజా ప్రతినిధులు భారీ ఎత్తున పాల్గొని తిలకించి భక్త పారవశ్యంతో కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం జరిగింది.

# మొగిలిగిద్ద కస్తూరిబా పాఠశాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొన్నం ప్రభాకర్

## - విద్యార్థినీలతో కలిసి భోజనం, వసతి సౌకర్యాలపై ఆరా

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్ 30/01/2026**

రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల 150 వసంతాల కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ అకస్మాత్తుగా స్థానికంగా ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల వసతిగృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో, వసతి గృహంలో ఉన్న సౌకర్యాల గురించి విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యార్థినీలతో మాట్లాడుతూ ఏ క్లాస్ చదువుతున్నారు, పాఠశాల ఎలా ఉంది, భోజన వసతులు ఎలా ఉన్నాయి, ఈ లక్ష్యంతో ప్రస్తుతం పాఠశాలలో చదువుకుంటున్నారు, పెద్దయ్యాక ఏం చేయాలనుకుంటున్నారు, ఆ కోరికను సాధించేందుకు ఎలాంటి ప్రణాళికలు మీ వద్ద ఉన్నాయి అంటూ డిప్యూటీ సీఎం విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో బోధన, బోధ నేతర అంశాలపై నిర్వాహకులను ప్రశ్నించి పలు విషయాలు ఆరా తీశారు.

# యలమంచి ఉదయ్ కిరణ్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

సామాజిక మార్పు దిశగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ అంకితభావం తోసామాజిక సంక్షేమం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిరంతర ప్రజా సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సమాజంలో కీలక పాత్ర పోషిస్తూ తన అంకితభావాన్ని మరోసారి చాటింది.ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉదయ్ కిరణ్ జన్మదిన సందర్భంగా అన్నదానం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా మాట్లాడిన ప్రజానీకం వారి ట్రస్ట్ నిరంతరం నిర్వహిస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, పల్లె నుంచి పట్టణ స్థాయి వరకు సామాజిక సేవలో ఆదర్శంగా నిలుస్తోందని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్ట్ సభ్యులు శ్రీ గోకినపల్లి రమేష్ ట్రస్ట్ చేపడుతున్న విస్తృత సేవా కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా మియాపూర్ డివిజన్ పరిధిలో చలివేంద్రాల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, జియోమెట్రీ బాక్సుల పంపిణీ, వృద్ధాశ్రమాల్లో ఫలాల పంపిణీ, అనాథాశ్రమాల్లో అన్నదానం, ఉచిత వైద్య శిబిరాలు (మెగా మెడికల్ క్యాంపులు) ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, మందులు, డయాగ్నస్టిక్ సేవలు, ఉచిత కంటి పరీక్ష శిబిరాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మందుల పంపిణీ వంటి కార్యక్రమాలను వివరించారు. అలాగే వికలాంగ పిల్లలకు సహాయ కార్యక్రమాలు, వికలాంగులకు ఆహారం మరియు పుస్తకాల పంపిణీ, పేద కుటుంబాలకు బెడ్షీట్ల పంపిణీ, విద్యార్థులకు ఆర్థిక సహాయం, యువత క్రీడలకు ప్రోత్సాహం ఇచ్చేలా అవార్డులు, క్రీడా సామగ్రి పంపిణీ, మహిళా దినోత్సవ వేడుకలు, సామాజిక అవగాహన కోసం క్యాలెండర్ పంపిణీ, జిహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు, ఫ్రంట్లైన్ సిబ్బందికి ఆహార పంపిణీ, వేసవి కాల ఉపశమన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజానికి అందిస్తున్న విశిష్ట సేవలకు గాను యలమంచి ఉదయ్ కిరణ్ కి సేవా రత్న నేషనల్ అవార్డు, సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్, ప్రెస్ వింగ్స్ క్లబ్ అందించిన బెస్ట్ అచీవ్మెంట్ అవార్డు, డా. ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న పురస్కారం వంటి అనేక ప్రతిష్టాత్మక అవార్డులు లభించాయని ఈ సందర్భంగా తెలిపారు.సామాజిక సేవతో పాటు పార్టీ



కార్యక్రమాల్లో కూడా ట్రస్ట్ సభ్యులు చురుకుగా పాల్గొంటున్నందుకు నాయకులు ప్రశంసలు వ్యక్తం చేస్తూ, సంస్థాగత నాయకత్వం మరియు సామాజిక బాధ్యతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న యలమంచి ఉదయ్ కిరణ్ సేవలను కొనియాడారు. మియాపూర్ ప్రజలు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కామినేని వాసు, కే.వి. రావు, రాహుల్, కృష్ణ, గోకినపల్లి రమేష్, వంశీ, ప్రవీణ్, సాయి, రత్నచారి, వినోద్, వినయ్, సాయి నిఖిల్, రాజేష్, శివ, ఢిల్లీ సాయి, గోపీ, ప్రసాద్, రాజు, గురువు, దేవేందర్, నాని, దినేష్ గౌడ్, కార్తిక్, కేశవ రావు, మూర్తి గారు, శ్రీకాంత్, సరార్, నరేష్, స్వామి, అనిల్, భాస్కర్, నాయుడు, సత్య, పండు, విశాల్, సాయి, వాసు, శంకర్, సుబ్బారాయుడు, గోపీనాథ్, సుబ్బారెడ్డి, రత్నాకర్, వెంకటేశ్వర రావు, వీరభద్ర రావు, వెంకట్ నాయుడు, నవీన్, బలమురళి, శ్రీనివాస్, చిరంజీవి, సతీష్, సుబ్బు, ధర్మ, శ్రీకాంత్ రెడ్డి, ప్రణీత్, శ్రీకాంత్ కొమ్మినేని, రవి, హనుమంత్, గీత గారి, రామ, కోటేశ్వర రావు, శివాజీ, బుచ్చిబాబు, వంశీ కృష్ణ, సర్దార్, హరి, అరవింద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# మేడారం జాతరను సందర్శించుకున్న తలసాని

## అమ్మవార్లకు ఎమ్మెల్యే మొక్కులు

**ములుగు,జనవరి30 నీలగిరి వార్త :**

మేడారంలో సమ్మక్క, సారక్క జాతర వైభవంగా కొనసాగుతుంది. జాతర అమ్మవార్లను దర్శించుకునేందుకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం మేడారం జాతరను సందర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి సమ్మక్క, సారక్కను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. బంగారం సమర్పించి అమ్మవార్లను వేడుకున్నారు. జాతరలో మంత్రి సీతక్క ఎమ్మెల్యేను ఆపార్యంగా పలకరించారు. సీతక్క వారికి అమమవారి దర్శనం చేయించారు.

# కాంగ్రెస్ పార్టీకి డాక్టర్ సంపత్ కుమార్ గుడ్ బాయ్

## - మిఠాయిలు తినిపించిన రోహిత్ రెడ్డి

**తాండూరు, జనవరి 30 నీలగిరి వార్త :**

కాంగ్రెస్ పార్టీకి డాక్టర్ సంపత్ కుమార్ గుడ్ బై చెప్పారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని కలిసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీని వీడిన డాక్టర్ సంపత్ కుమార్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గెలుపొందిన కొద్ది రోజులపాటు బాగానే ఉన్నప్పటికీ ఆ తరువాత రాను రాను మనోహర్ రెడ్డికి దూరమవుతూ వచ్చారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్లోళ్ల నరసింహులుకు మద్దతుగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీకి శుక్రవారం రాజీనామా చేశారు. అదే రోజు రోహిత్ రెడ్డి ని కలిసి మిఠాయిలు తినిపించుకున్నారు.



సంపత్ కుమార్ కు మిఠాయి తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

# స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎం ఎ నగర్ లో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహణ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ముజఫర్ అహ్మద్ నగర్ లో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నైపుణ్య డాక్టర్స్ రోగనిర్ధారణలు రక్త పరీక్షలు, కంటి, దంత వివిధ సమస్యలపై పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎముకల నైపుణ్య డాక్టర్, ప్రసూతి నైపుణ్య డాక్టర్స్, కంటి, పంటి వైద్య నిపుణులు మరియు జనరల్ మెడిసిన్ డాక్టర్స్ సమస్త ప్రతినిధులు ఎంసిపిఐయు గ్రేటర్ హైదరాబాద్ సహాయకార్యదర్శి తుడుం అనిల్ కుమార్ బస్తీ నాయకులు పాల్గొనడం జరిగింది.



# ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన హనుమంతు సాయి చంద్ర గౌడ్



- తాతయ్య డ్రైవర్ చంద్రన్న (విగ్రహానికి) కాళ్లు మొక్కి ఆశీర్వాదాన్ని తీసుకున్న సాయి చంద్ర గౌడ్
- అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరిన సాయి చంద్ర
- వార్డు ప్రజలతో కలిసి నామినేషన్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని హనుమంతు కుటుంబం నుండి మరొక ఆణిముత్యం రాజకీయరంగ ప్రవేశం చేయబోతుంది... తాత యొక్క ఆశయాలను తండ్రి మార్గ దర్శకంలో ఏడవ వార్డు ప్రజలకు చేరువవు తున్నారు.. ...2026 ఫిబ్రవరి 11న జరగబోతున్న మున్సిపల్ ఎన్నికల్లో యువకుడు న్యాయవాది హనుమంతు సాయి చంద్ర మొట్ట మొదటి సారిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. దేవరకొండ




పట్టణంలోని మున్సిపాలిటీ లో జరుగు తున్న ఎన్నికల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్వోకు నామినేషన్ పత్రాలను అందించాడు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పిలిస్తే పలికే నాయకుడు పేదల పెన్నిధి తాత యొక్క ఆశయాలను అణు వణువునా నింపుకున్న యువ నాయకుడు హనుమంతు సాయి చంద్ర గౌడ్ తనను ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వార్డులోని ప్రజలందరినీ కూడా పెద్దవారిని పెదనాన్న బాబాయి అంటూ అక్క చిన్నమ్మ పెద్దమ్మ బావ తమ్ముళ్లు అంటూ తనదైన తరహాలో ప్రచారంలో దూసుకెళ్తున్నారు. తన గెలుపుతో పలుమార్పులకు చోటు కలిగే అవకాశం ఉందని, తన తాత ని గుండెల్లో పెట్టుకున్న ప్రజానీకానికి రెండు చేతులతో మోకరిల్లి నమస్కారం పెడుతున్నాడు. వార్డు ప్రజలు తనను అత్యధిక మెజారిటీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

# దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ కేంద్రాల తనిఖీ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ లోని మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ కేంద్రాలను ఎన్నికల జనరల్ అబ్జర్వర్ అధికారి రమేష్ శుక్రవారం తనిఖీ చేశారు. కౌంటింగ్ సెంటర్ ,స్ట్రాంగ్ రూమ్ ,హెల్ప్ డెస్క్, ఏర్పాట్లపై దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి తో కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు .నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు పాటించాలని అధికారులకు సూచి ంచారు .అభ్యర్థులకు ఇలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్ర మంలో తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి ,కమీషనర్ పూర్ణచందర్,అధికారులు తదితరులు ఉన్నారు.



# 20 వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పున్న శైలజ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణం లోని మున్సిపాలిటీ 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పున్న శైలజ గురువారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను ఆర్ఓకు అందించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా తనను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు. తన వార్డు ప్రజలు అత్యధిక మెజారిటీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఆమె వెంట పున్న వెంకటేశ్వర్లు మాకం సువర్ణ లు ఉన్నారు.



# 10 వ వార్డు కౌన్సిలర్ గా ప్రజలు ఆశీర్వదించాలి - వెంకటి శేఖర్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

10 వ వార్డు కౌన్సిలర్ గా పోటి చేస్తున్న తనను వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు అభ్యర్థి వెంకటి శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు 10 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వెంకటి శేఖర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 వ వార్డు లో తాను కౌన్సిలర్ గా ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ ఎవరికి ఆపద వచ్చినా తన వంతు సహాయం చేస్తానని చెప్పారు. వార్డు ప్రజల ఆశీర్వదించి ఈసారి కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కు చెందిన నాయకులు బోళ్ల శేఖర్ రెడ్డి, పందిరి మల్లేష్ గౌడ్, కనుకు వెంకన్న, వెంకటి వెంకటరెడ్డి, మందాడి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఈనాడు పత్రిక ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీ

- రెండవ బహుమతి సాధించిన షఫియా కౌసర్

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రముఖ తెలుగు దినపత్రిక ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీ నల్గొండ జిల్లాలో విజయవంతంగా ముగిసింది. ఈ పోటీలో జిల్లా వ్యాప్తంగా అనేక మంది విద్యార్థులు పాల్గొని తమ రచనా ప్రతిభను ప్రదర్శించారు.ఈ పోటీలో దేవరకొండ కృష్ణవేణి పాఠశాల విద్యార్థిని షఫియా కౌసర్ తన విశ్లేషణాత్మక ఆలోచనాశక్తి, స్పష్టమైన భావవ్యక్తీకరణతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకుని రెండవ బహుమతిని కైవసం చేసుకున్నారు. బహుమతి ప్రదాన కార్యక్రమంలో నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో ఇలాంటి వ్యాస రచన పోటీలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఈ తరహా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను వెలికితీయాలని సూచించారు.ఈనాడు పత్రిక కమిటీ సభ్యులు కూడా కార్యక్రమంలో పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. షఫియా కౌసర్ సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థిని కళాశాల పాఠశాల కరస్పాండెంట్ సి . రాజ్ కుమార్ రెడ్డి ,ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్ , వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.



# నూతన కార్యాలయంలోకి ఎక్సైజ్ కార్యాలయం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఎక్సైజ్ కార్యాలయం పట్టణంలోని ప్రధాన రహదారి వెంట అద్దె భవనంలో కొనసాగేది ప్రభుత్వం అద్దె భవనాలలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్వహించవద్దని సూచించడంతో ఎక్సైజ్ కార్యాలయం తరలించారు. ప్రస్తుతం దేవరకొండ ఎంపీడీవో కార్యా లయ ప్రాంగణం లోపట పాత గృహ నిర్మాణ శాఖ భవనంలోకి శుక్రవారం మార్చినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. ఇకనుండి ప్రజలకు ఎక్సైజ్ శాఖ పనిచేస్తుందని తెలిపారు. శుక్రవారం కొత్త భవనంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించి లాంచనంగా ప్రారంభించారు.



# సూర్యాపేట ప్రజలు శాంతిని అభివృద్ధిని కోరుకుంటారు

- సూర్యాపేట జిల్లా కేంద్రంలో 34, 36 వార్డులకు నామినేషన్లు దాఖలు చేసిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గండూరి ప్రవల్లిక ప్రకాష్ దంపతులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణ ప్రజలు శాంతిని అభివృద్ధిని కోరుకుంటారని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గండూరి ప్రవల్లిక ప్రకాష్ దంపతులు అన్నారు. సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 34వ వార్డు నుంచి గండూరి ప్రకాష్, 36వ వార్డు నుంచి గండూరి ప్రవల్లికలు తమ నామినేషన్ పత్రాలను సమర్పించి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 2014లో 11వ వార్డు నుంచి కౌన్సిలర్ గా గెలిచిన తాము ఐదేళ్లు చైర్మన్ గా ఉండి సూర్యాపేటను అభివృద్ధి చేయడంతో పాటు స్వచ్ఛభారత్లో అనేక అవార్డులు సాధించామన్నారు. 2020లో కౌన్సిలర్ గా 36వ వార్డు నుంచి బరిలో నిలిచి గెలిచామన్నారు. ప్రస్తుతం 2026 లో 34, 36వ కార్డుల నుంచి బి ఆర్ ఎస్ అభ్యర్థులుగా తాము బరిలో నిలుస్తున్నామని తెలిపారు. 34, 36 వార్డుల ప్రజలకు తాము కుటుంబ సభ్యులుగా ఉండి సేవ చేస్తామని ఆయా వార్డుల ప్రజలు తమను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.



# ఐదో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన జక్కుల రాజేశ్వరి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఐదో వార్డు కౌన్సిలర్ గా జక్కుల రాజేశ్వరి జక్కుల శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీ తరఫున దేవరకొండ పట్టణం 5వ వార్డు కౌన్సిలర్గా గురువారం ఎలక్షన్ అధికారికి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. నామినేషన్కు ముందు తెలంగాణ తల్లి విగ్రహానికి భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నేతలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారని తెలిపారు. 5 ,వ వార్డు ప్రజల సమస్యలను దగ్గరుండి తెలుసుకొని, అభివృద్ధిసంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ సేవ చేయాలనే సంకల్పంతో ఈ నామినేషన్ దాఖలు చేశానని వార్డు ప్రజల ఆశీర్వదించి విజయం చేకూర్చాలని పేర్కొన్నారు .




# 7, వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నేతాళ్ల యాదయ్య యాదవ్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణం లోని మున్సిపాలిటీ 7 వ ,వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా నేతల యాదయ్య గురువారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను ఆర్ఓకు అందించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా తనను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. తన వార్డు ప్రజలు అత్యధిక మెజారిటీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.లు ఉన్నారు. ఆయన వెంట మాజీ వార్డు కౌన్సిలర్ నేతల భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్, నేతాళ్ల నరసింహ యాదవ్ , బచ్చునమోని వెంకటయ్య యాదవ్, శవ్వ వెంకటయ్య యాదవ్, నేతాళ్ల వెంకన్న యాదవ్, బూరం వంశీ, శవ్వ మల్లేష్, నేతాళ్ళ వెంకన్న, నేతాళ్ల చంద్రమౌళి, తగుళ్ల రాములు, బూరం మహేష్, బత్తుల లింగం లు ఉన్నారు.



# చంద్రన్న ఫౌండేషన్ , పిపిఆర్ ఫౌండేషన్ సంయుక్తంగా టెన్త్ విద్యార్థులకు బిట్ బ్యాంక్ లు అందజేత

- ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు చంద్రన్న గోల్డ్ మెడల్ ప్రతిభా పురస్కారం అందజేస్తుంది

**మాడ్గుల్ నీలగిరి వార్త**

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు దాతల యొక్క సహాయ సహకారాలను అందిపుచ్చుకొని తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని మాడ్గుల్ సిఐ వేణుగోపాల్ అన్నారు. మండలంలోని ఇర్వేన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు చంద్రన్న పౌండేషన్, పి పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు బిట్ బ్యాంక్ బుక్ లెట్ లను గురువారం పాఠశాలలో అందించారు. ఈ సందర్భంగా మాడ్గుల్ సిఐ వేణుగోపాల్, ఇర్వేన్ ఎస్సై హనుమంతు రాఘవేందర్ గౌడ్, పి ఆర్ ఆర్ చైర్మన్ పాండురంగారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు అన్ని రంగాలలో రాణించే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని బిట్ బ్యాంక్ ద్వారా పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# 13 వ, వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పులిజాల చందన

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణం లోని మున్సిపాలిటీ 13 వ ,వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పులిజాల చందన శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను ఆర్ఓకు అందించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా తనను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు. తన వార్డు ప్రజలు అత్యధిక మెజారిటీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఆమె వెంట పులిజాల ఆదిత్య, మాజీ కౌన్సిలర్ పులిజాల లక్ష్మి ఉన్నారు.



# 3వ వార్డు అభ్యర్థిగా పడిదల రవి నామినేషన్ దాఖలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ చివరి రోజు సూర్యాపేట మున్సిపాలిటీ 3వ వార్డు బిబిగూడెం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పడిదల రవి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట మాజీ వార్డ్ కౌన్సిలర్ ధారావత్ రవి, మాజీ ఎంపీటీసీ గండికోట లక్ష్మయ్య, పడిదల నగేష్, బొల్లం సైదులు, మోర శ్రీను, పడిదల వెంకన్న, పడిదల విజయ్, పడిదల సృజన్, శ్రవణ్,బిక్షం, చింటు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ టోర్నమెంట్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**



ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 10,14, 18.బాల, బాలికలకు చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేదీ (ఆదివారం) ఉదయం 10 గంటలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్ బాల, బాలికలకు స్థానిక (టి. టి. డి )కళ్యాణ మండపంలో నిర్వ హిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతి మరియు షీల్డ్స్, అందిఇస్తామని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగం క్రీడాకారులు ఉపయోగించు కోవాలని వారు కోరారు. వివరాలకు ఎల్ సతీష్ కుమార్ కార్యదర్శి, చరవాణి నెం. 9394753343 సంప్రదించాలని తెలిపారు.

# స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,రేపాల మరియు సెయింట్ ఆన్స్ స్కూల్ తాడువాయి,నందు, అవగాహన సదస్సు - డాక్టర్ వినయ్ కుమార్
- వైద్యాధికారి,ప్రాథమికఆరోగ్య కేంద్రం,రేపాల

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 30**

మునగాల:మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల ఆధ్వర్యంలో వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం అనే నినాదంతో స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, కాళ్లు చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం ఏమైనా లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశా కార్యకర్తలు కు, ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లయితే వారిని గుర్తించి నిర్ధారణ అయినట్లయితే వారికి ఎం.డి.టి.చికిత్స విధానం ద్వారా వ్యాధిని నయంచేయవచ్చని తెలిపారు.ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించే సమయంలో ప్రజా ప్రతినిధులు అధికారులు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తదుపరి ఆరోగ్య సిబ్బంది చే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి భాస్కర్ రాజు డాక్టర్ వైష్ణవి ఏఎన్ఎం సూపర్వైజర్ జయమ్మ నర్సింగ్ ఆఫీసర్ సునీత హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ, ఏఎన్ఎం.కే పద్మ పావని,ఆశ మయూరి, జ్యోతి రమణ, ఫార్మసిస్ట్ శాంతయ్య, ల్యాబ్ టెక్నీషియన్ ఫణీంద్ర,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ పార్టి కౌన్సిలర్ గా మొరిశెట్టి నివేదిత లక్షాది నామినేషన్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణం లోని 44 వ వార్డు, 46 వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా మొరిశెట్టి నివేదిత లక్షాది శుక్రవారం నాడు నామినేషన్ వేశారు. మొరిశెట్టి నివేదిత లక్షాది కి కి పట్టణ ప్రజలు పెద్దఎత్తున మద్దతుగా నిలవాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ మాజి ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ లు తెలిపారు.





# కాంగ్రెస్ నాయకులారా , మల్లయ్య యాదవ్ పై అబద్ధాలు ప్రచారం చేస్తే నాలుకలు చీరేస్తాం

- ఉత్తమ్ దంపతులు గురవిందా మాటలు కట్టిపెట్టాలి, రాజేష్ మరణంపై మౌనం వీడాలి- దళిత యువకుడి మరణానికి కారణమైన ఉత్తమ్ దంపతులు తమ పార్టీ నాయకులతో మల్లయ్య యాదవ్ పై దుష్ప్రచారానికి దిగుతున్నారు- కోదాడ నియోజకవర్గంలోఐదు సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో లబ్ధి పొందని కాంగ్రెస్ పార్టీనాయకులు ఎవరు
- నియోజకవర్గంలో ఉత్తమ్ దంపతులు ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకైనా ఆర్థిక సహకారం అందించారా - ఉత్తమ్ దంపతుల 20 సంవత్సరాల రాజకీయ చరిత్రలో కోదాడ నియోజకవర్గంలో ఏ కుటుంబానికైనా ఆర్థికంగా అండగా నిలిచారా - ఈ నియోజకవర్గ ప్రజల ఓట్లతో గద్దెనెక్కి పదవులు పొందిన ఉత్తమ్ దంపతులు పేద మధ్యతరగతి కుటుంబాలకు ప్రత్యక్షంగా చేసిన సహాయం ఏంటి - గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మల్లన్న నాయకత్వంలో- నియోజకవర్గంలోనిప్రతి కుటుంబానికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి జరిగింది- కోదాడ నియోజకవర్గంలో25 సంవత్సరాల ఉత్తమ్ దంపతుల అభివృద్ధిపై, ఐదుసంవత్సరాల కాలంలో మల్లయ్య యాదవ్ చేసినఅభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధం
- నిజాయితీ కలిగిన నికార్సైన పుణ్య దంపతులుగా చెప్పుకునే ఉత్తమ్ దంపతులు చిత్తశుద్ధి ఉంటే బహిరంగ చర్చకు సిద్ధం కావాలి
- బి.ఆర్.ఎస్.పార్టీ మండల అధికార ప్రతినిధి ఎల్వి రామయ్య



**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 30**

కోదాడకు చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ మృతిపై జనవరి 24న చలో కోదాడ కార్యక్రమంలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, భారీ బహిరంగ సభ నిర్వహించి కర్ల రాజేష్ మృతి పై వాస్తవాలను బయటపెట్టి బహిరంగంగా విసిరిన సవాలుకు మరియు మునగాల మండల కేంద్రంలో జనవరి 28న బుధవారం నిర్వహించిన సభలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఉత్తమ్ దంపతులు తమపార్టీలోని బలహీన వర్గాలకు చెందిన దళిత కార్యకర్తలని అడ్డంపెట్టుకొని కర్ల రాజేష్ మృతికి కోదాడ మాజీ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ కారణమని దుష్ప్రచారానికి దిగుతూ రాజకీయంగా లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండలఅధికార ప్రతినిధి ఎల్వీ రామయ్య అన్నారు,శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కోదాడ నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఐదు సంవత్సరాల పాలనలో లబ్ధిపొందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరో చెప్పాలని సవాల్ విసిరారు,

నాటి కోదాడ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహకారం అందించామన్నారు, కోదాడకు చెందిన మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు వరప్రసాద్ రెడ్డి గుండె ఆపరేషన్ కాగా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహకారం అందించామని,

ముస్కు శ్రీనివాసరెడ్డికి కుటుంబానికికళ్యాణ లక్ష్మి ద్వారా లక్ష రూపాయల చెక్కు అందించామని, కోదాడ మండల బలహీన వర్గాలకు చెందిన కరుడుగట్టిన కాంగ్రెస్ వాది అర్జున్ కుటుంబానికి ఆర్థిక సహకారం అందించి ఆదుకున్నది కూడా మల్లన్న అనేది కాంగ్రెస్ పార్టీ నాయకులుగుర్తుంచుకోవాలన్నారులాచెప్పు కుంటూ పోతే పార్టీలు,

జెండాలు అనే తారతమ్యం లేకుండా ఐదు సంవత్సరాల కాలంలో మల్లన్న నియోజకవర్గం లో ప్రతి కుటుంబానికి రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, ఇలా కేసీఆర్ ప్రభుత్వం ద్వారా ఏదో ఒక రకంగా లబ్ధి జరిగేలాగా విశేషంగా కృషి చేశారని,అలాంటి వ్యక్తిపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ నేడు ఉత్తమ్ దంపతులు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి బలహీన వర్గాల నాయకుల్ని కార్యకర్తలను ఉసిగొలిపి అర్థంపర్థం లేని నిందారోపణలు చేస్తున్నారన్నారు,

మునగాలమండలం తాడువాయి గ్రామంలోని ఒక దళిత కుటుంబానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త , ప్రస్తుత రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో అధికార పార్టీ మంత్రిఎమ్మెల్యే ఉత్తమ్ దంపతుల పేరు చెప్పుకొని నియోజకవర్గ వ్యాప్తంగా పలువురికి ఉద్యోగాలు ఇప్పిస్తానని లక్షల రూపాయలు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడిన వ్యక్తితో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ప్రెస్ మీట్ లు పెట్టి మల్లయ్య యాదవ్ పై అసత్య ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆదేశాలతోనే చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి మరి కొంతమంది పోలీసులు మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్, పేరు చెప్పాలని చిత్రహింసలు పెట్టి రాజేష్ మరణానికి కారకులు అయ్యారని మీడియా సాక్షిగా బహిరంగ సభలో మందకృష్ణ మాదిగ విమర్శించారని,ఆయన చేసిన విమర్శలను సమాధానం చెప్పుకోలేని ఉత్తమ్ దంపతులు కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులతో మీడియా సమావేశాలు పెట్టి దుష్ప్రచారానికి తెరలేపారు అన్నారు,25 సంవత్సరాల ఉత్తమ్ దంపతుల రాజకీయ చరిత్రలో కోదాడ నియోజకవర్గంలో ఏ ఒక్క నిరుపేద మధ్యతరగతి కుటుంబానికైనా ఆర్థిక సహకారం అందించారని ఆయన ప్రశ్నించారు, ఈ నియోజకవర్గ ప్రజల ఓట్లతో గద్దెనెక్కి పదవులు పొంది పేద మధ్యతరగతి కుటుంబాలకు ప్రత్యక్షంగా చేసిన సహాయం ఏంటో తెలపాలని అన్నారు, ఇక్కడి ప్రజల ఓట్లతో గెలిచి హైదరాబాద్ బెంగుళూరు వంటి నగరాలలో మరియు ఇతర రాష్ట్రాలలో సేద తీరుతూ అక్రమ వ్యాపారాలకు అడ్డాగా కోదాడను మార్చి ఆస్తులను పెంచుకొని అధికారాన్ని అడ్డం పెట్టుకొని అమాయకులను తమరాజకీయ పబ్బం గడుపుకోవడానికి బలి చేస్తున్నారన్నారు, కర్ల రాజేష్, మృతిపై వాస్తవాలను బయటపెడుతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై అసత్య ప్రచారానికి దిగటం నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారు అన్నారు,ఇప్పటికైనా రాజేష్ మరణం పై ఉత్తమ్ దంపతులు మౌనం విడాలని,రాజేష్ మరణం పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో పారదర్శకంగా విచారణ జరిపించి, రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని తాము డిమాండ్ చేస్తున్నామని, లేనియెడల రానున్న కాలంలో కోదాడ మాజీ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్, నాయకత్వంలో ప్రజాపోరాటానికి సిద్ధంగాఉన్నామన్నారు, ఈసమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తొగరు రమేష్, మండలఉపాధ్యక్షులు గోపిరెడ్డి నాగిరెడ్డి,మాజీ జెడ్పిటిసి కోలా ఉపేందర్, మునగాల పట్టణ అధ్యక్షులు ఉడుం కృష్ణ, బిఆర్ఎస్ పార్టీనాయకులు ఎల్ నాగబాబు, గడ్డం లింగయ్య ,కాపర్తి మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# 31న మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

- ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 30**



మునగాల:ఈనెల 31 శనివారం ఉదయం 10 గంటలకు నుండి మునగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో కుంటల రమేష్ దీన్ దయాల్, శుక్రవారం ఒక ప్రటనలో తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు సీఎం క్రీడలలో యువత, పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారిని నియోజకవర్గ స్థాయి క్రీడలకు సిఫారస్ చేయనున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులు సీఎం కప్ పోర్టల్ లో రిజిస్టర్ కోసం వివిధ గ్రామాలలోని క్రీడాకారులందరూ పాల్గొనవలసిందిగా, తెలియజేశారు.

# తెలంగాణ న ఈటి ప్రయోజనాలను వదులుకోం

- పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు పై చర్చే లేదు
- హరీష్ రావు నిజాలు తెలుసుకుని మాట్లాడాలి
- పదేళ్లలో సాగునీటి రంగాన్ని భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్
- మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి 30 నీలగిరి వార్త :**

కేంద్ర జలసంఘం ఛైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పోలవరం–నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు అంశాన్ని అధికారులు పూర్తిగా వ్యతిరేకించినట్లు తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. నదీ జలాల్లో తెలంగాణ ప్రయోజనాలు పరిరక్షించేలా అవసరమైన వాదనలను అధికారులు వినిపించారని చెప్పారు. పోలవరం – బనకచర్ల లేదా నల్లమలసాగర్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని శుక్రవారం నాటి సమావేశంలో సీడబ్ల్యూసీ ఛైర్మన్ స్పష్టంగా చెప్పారన్న మంత్రి... గతంలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కూడా లిఖితపూర్వకంగా తెలిపారని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో తెలంగాణకు నీటి వాటాల్లో నష్టం జరిగిందని ఆరోపించారు. కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ ప్రభుత్వం చుక్క నీరు కూడా వదులుకోదని.. తెలంగాణ నీటి హక్కుల కోసం సర్వశక్తులు ఒడ్డుతూ పోరాడుతున్నట్లు వివరించారు. నీటి వాటాలపై చర్చలకు తాము సిద్ధమేనని అన్నారు. దిల్లీ సమావేశం గురించి మాజీమంత్రి హరీశ్ రావు తెలుసుకొని మాట్లాడితే బాగుండేదని ఉత్తమ్ సూచించారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేవలం 60, 70 టీఎంసీలను మాత్రమే వ్యవసాయానికి ఉపయోగించారని.. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదని విమర్శించారు. నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేసిన బీఆర్ఎస్ నేతలు తమను విమర్శించడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు. ఆదిత్యనాథ్ దాస్ గురించి పదేపదే మాట్లాడడం తగదన్న ఆయన... తెలంగాణ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నందుకే ఆదిత్యనాథ్ దాస్‌ను ప్రభుత్వ సలహాదారుగా పెట్టుకున్నట్లు వివరించారు. కేంద్ర జల వివాదాల పరిష్కార కమిటీ సమావేశం దాదాపు రెండు గంటల ఈ భేటీ సాగింది. ఈ అంశంపై తెలంగాణ ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జా మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి 12 అంశాలు చర్చించాలని ప్రతిపాదించామన్నారు. పోలవరం నల్లమల్ల సాగర్ ప్రాజెక్టును అజెండాలో పెట్టొద్దని స్పష్టం చేసినట్లు తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య పలు జల వివాదాలు ఉన్నాయి.. కృష్ణా, గోదావరి జలాలపై అనేక అంశాలు ఉన్నాయి, అందుకే సమావేశానికి వచ్చామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఏపీ తన అజెండాను చెప్పలేదని.. తదుపరి సమావేశం సీడబ్ల్యూసీ నిర్ణయిస్తుందన్నారు. అనంతరం.. ఈ అంశంపై తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. 'ఒక్క చుక్క నీరు కూడా వదులుకోం. ఢిల్లీలో జరిగిన మీటింగ్ గురించి హరీష్ రావు తెలుసుకుని మాట్లాడాలి.

# నరసింహులగూడెం గ్రామంలో"ఘనంగా జూలకంటి పులిందర్ రెడ్డి 12వ వర్ధంతి వేడుకలు

- జూలకంటి పులిందర్ రెడ్డి,కి నివాళులర్పించిన సిపిఎం పార్టీ నాయకులు

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: జనవరి 29:**

మునగాల:మండలపరిధిలోని నరసింహులగూడెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ జూలకంటి పులిందర్ రెడ్డి,12వ వర్ధంతిని సిపిఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలోని వారి స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు, ఈసందర్భంగాఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,నివాళులు అర్పించిన వారిలో కుటుంబ సభ్యులు, సతీమణిమాజీ ఎంపీటీసీ,ఐద్వా రాష్ట్రకమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి, సిపిఎం పార్టీ గ్రామశాఖకార్యదర్శిలు జూలకంటి కొండారెడ్డి, వెంకట్ రెడ్డి, సీతారాములు, నరసయ్య, రవి కాసిం,హాలీ, సత్యనారాయణ, నాగరాజు, పార్టీకార్యకర్తలు సానుభూతిపరులు పులిందర్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ పార్టీ నుండి నామినేషన్లు

- రెండు వార్డుల్లో పోటీ 4 వార్డు,37వ వార్డు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

37 వ వార్డు నుండి సిపిఐ పార్టీ తరపున కౌన్సిలర్ గా పార్టి పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, 4 వ వార్డు నుండి ఐతరాజు లింగమ్మ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సిపిఐ పార్టీ అభ్యర్దులను మున్సిపల్ ఎన్నికలలో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దొర పెల్లి శంకర్, ఖమ్మం పాటి రాము, చామల అశోక్ కుమార్, రేగటి లింగయ్య, ఏడెల్లి శ్రీకాంత్ ఐత రాజు వెంకన్న, ఉండే పాషా, పొదిల చేసి లింగయ్య, పొదిలి వెంకటమ్మ, ఐత రాజు లింగయ్య, పలువురు సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కేసీఆర్ ని ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండం అవుతుంది

**- అన్నపురెడ్డి పల్లి మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు**

**అన్నపురెడ్డిపల్లి, జనవరి 30 నిలగిరి వార్త న్యూస్:-**

సిట్ నోటీసుల పేరుతో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ముట్టుకోవాలని చూస్తే రాష్టం అగ్నిగుండంగా మారుతుందని కేసీఆర్ కీ సిట్ నోటీసులు అందజేయడాన్ని ఖండిస్తూ నేడు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి అన్నపురెడ్డి పల్లి మండల కేద్రం లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేయటం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ తుగ్లక్ పిచ్చి పాలన, హిట్లర్ నియంతృత్వ పాలన కలిపితే ఎట్లా ఉంటదో రేవంత్ రెడ్డి పరిపాలన అట్లా ఉంది. నడిరోడ్డు మీద హత్యలు జరుగుతుంటే పట్టించుకోవట్లేదు, వేల కోట్ల రూపాయల స్కాములు జరుగుతుంటే పట్టించుకోవట్లేదు. దొడ్డి దారిన అవినీతి సంపాదన మీద ఉన్నంత ద్యాస పరిపాలన మీద లేదు. ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని గాలికి వదిలేశారు. రేవంత్ రెడ్డి ఏకైక లక్ష్యం కేసీఆర్ ను మానసికంగా ఇబ్బంది పెట్టాలని లక్ష్యంతోనే నిత్యం ఎక్కడ ఏ సమావేశాలు, సభలైనా కేసీఆర్ మీద తిట్ల పురాణం వినిపిస్తుంది,60 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ ను ఎడారిగా మార్చి వివక్షకు గురిచేసి తెలంగాణ రాష్ట్రాన్ని నీళ్లు లేక, కరెంటు లేక వలసలు పోతే తప్ప బతకలేని పరిస్థితి తయారయ్యిందిఈ తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజానీకం కోసం కేసీఆర్ అనే వ్యక్తి నడుం బిగించి నిద్రాహారాలు మాని, కోట్లాది మందిని లక్షలాది మందిని పోగు చేసి ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని



సాధించిన జాతిపిత కేసిఆర్, తొండలు గుడ్లు పెట్టే భూములలో సైతం సిరులు పండించిన ఘనత కేసీఆర్ ది అటువంటి కెసిఆర్ మీద ఈరోజు లేనిపోని కథలు సృష్టించి ఆరోపణలతోని అధికారాన్ని అడ్డం పెట్టుకొని అధికారులని తొత్తులుగా మార్చుకొని కేసీఆర్ని ఇబ్బంది పెడదాం అనుకుంటే కరెంటు తీగలు పట్టుకున్నట్టే అని హెచ్చరించారు,ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ మండల ఉప అధ్యక్షులు కొత్తూరు వెంకటేశ్వరావు,మాజీ ఎంపీపీ సున్నం లలిత,మాజీ ఎంపీటీసీ కృష్ణా రెడ్డి,చల్లా రాంబాబు, పెద్దగోడ్ల పుల్లారావు, భారత రాంబాబు, జామలయ్య,చల్లా రమేష్, గోపి,పనుగంటి రాఘవులు, ఇనప నూరు రాంబాబు,వాడే రాంబాబు, లకావత్ సత్యనారాయణ, వడ్డే సత్యం,పర్స మాధవ్, చాబశ్రీ సూర్యం,తాటి భద్రం,చిన్నం నాగేశ్వరావు,బ్రహ్మ చారి, తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- వ్యాధి మందులతో పూర్తిగా నయమవుతుంది**

**- కుష్టు వ్యాధిగ్రస్థులపై వివక్ష చూపొద్దుజాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన - కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 30:**



కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా ప్రతిఒక్కరు తమవంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేపట్టిన జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ మార్గదర్శనంలో నడవడమే ఆయానకిచ్చే ఘన నివాళి అన్నారు. మహాత్మా గాంధీ ని ఒక జర్నలిస్ట్ మీ జీవితం ద్వారా ఏం చెప్పదల్చుకున్నారు అని అడుగగా, నా జీవితమే ఒక సందేశమని మహాత్మా గాంధీ అన్నారని తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, వివక్షకు గురై ఎన్నో అవమానాలకు మహాత్మా గాంధీ గురయ్యారని అన్నారు. ఒక తెల్ల జాతీయుడు, మహాత్మా గాంధీ ని జాతి వివక్ష తో రైలు నుండి గెంటివేసినప్పుడు, సత్యానికి, న్యాయానికి మహాత్మా గాంధీ పోరాడారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, దండి సత్యాగ్రహం లాంటి ఎన్నో ఉద్యమాలతో హింసకు తావులేకుండా, అహింసా మార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. కుష్టు రోగులకు సమాజంలో వివక్ష, ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి, వారికి ఆరోగ్యం, సమాజంలో వివక్ష తొలగించే విధంగా సబర్మతి ఆశ్రమంలో మహాత్మా గాంధీ సేవాలందించారన్నారు. కుష్టు వ్యాధి ఎవరి తప్పు కాదని, బాధితులను వివక్షకు గురిచేయవద్దని కలెక్టర్ అన్నారు. మందులతో పూర్తిగా నయమయ్యే జబ్బని, కుష్టు రోగులకు సహాయంగా నిలవాలని అన్నారు. కుష్టు వ్యాధికి పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తున్నామని, 12 నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు, మచ్చలు ఏర్పడినప్పుడే, వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలన్నారు. జిల్లాలో గుర్తించిన 74 మంది కుష్టువ్యాధిగ్రస్థుల ఉచిత చికిత్స అందిస్తున్నామన్నారు. అనుమానిత ప్రతిఒక్కరికి పరీక్షలు చేయాలన్నారు. స్పర్శ కుష్టు వ్యాధి ప్రచార కార్యక్రమాన్ని 30 జనవరి నుండి 13 ఫిబ్రవరి వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ అన్నారు. కుష్టు రహిత సమాజ నిర్మాణం, వ్యాప్తిని అడ్డుకోవడం, వ్యాధిగ్రస్తులపై ఉన్న కళంకాన్ని తొలగించి, వారికి గౌరవప్రదమైన జీవనాన్ని అందించడమే లక్ష్యంగా వెళ్ళాలన్నారు. కుష్టు వ్యాధిపట్ల ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు. కుష్టు వ్యాధి నిర్మూలనకై అధికారులు, సిబ్బందిచే వాగ్దానం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా. చందు నాయక్, ఉప జిల్లా వైద్య అధికారి డా. వేణు మనోహర్, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వైద్యాధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారులను కలిసిన జనసేన నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో పోటీ చేసి తమ పార్టీ అభ్యర్థుల ఫారంబి ఏ పత్రాలను జనసేన నాయకులు శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్ మధుసూదన్ కు అందజేశారు. కలెక్టరేట్లో అధికారులను కలిసిన వారిలో ఉమ్మడి నిజాంబాద్ జిల్లా కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ నాయకులు లక్ష్మి నర్సాగౌడ్, మల్లేష్ శ్రీకాంత్ యాదవ్ ఉన్నారు.



# 2వార్డు అభ్యర్థిగా ఈదునూరి సరిత- జైపాల్ పోటీ

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 30 :**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల సందడి పతాక స్థాయికి చేరింది.రాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్ల దాఖలుకు శుక్రవారం చివరి రోజు కావడంతో,పెద్దపల్లి మున్సిపాలిటీలో అభ్యర్థుల తాకిడి భారీగా పెరిగింది. గడువు ముగిసే సమయానికి ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు తమ అనుచరులతో తరలివచ్చి నామినేషన్లు సమర్పించారు.ఈ నేపథ్యంలో,తెలంగాణ రాజ్యాధికార పార్టీ తన ఎన్నికల శంఖారావాన్ని పూరించింది.పెద్దపల్లి మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా ఈదునూరి సరిత జైపాల్ నామినేషన్ల చివరి రోజైన శుక్రవారం తన పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.ఈ సందర్భంగా సరిత-జైపాల్ మాట్లాడుతూ మున్సిపల్ నామినేషన్ల ఘట్టం చివరి రోజున ప్రజల ఆశీస్సులతో బరిలో నిలవడం సంతోషంగా ఉందని తెలిపారు.సామాన్యుల పక్షాన పోరాడుతూ,2వ వార్డును అభివృద్ధి పథంలో నడిపించేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆమె ఓటర్లను కోరారు.నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో ఇక రంగంలో నిలిచే అభ్యర్థులెవరో తేలనుండటంతో పెద్దపల్లిలో ఎన్నికల ప్రచారం ఊపందుకోనుంది.



# 29వ డివిజన్ బీఆర్ఎస్ అభ్యర్థిగా నిమ్మరాజుల రజిని రవి నామినేషన్

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 30 :**

29వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నిమ్మరాజుల రజిని రవి శుక్రవారం అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగాపూర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ ప్రజల ఆశీస్సులు తమకు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.తాము అనేక సంవత్సరాలుగా ప్రజాసేవలో కొనసాగుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాన్ని మున్సిపల్లో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజల తరఫున ఎన్నో పోరాటాలు చేసినట్లు పేర్కొన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలందరికీ అండగా నిలబడి సేవలందించామని, అలాగే ఉపాధి హామీ కూలీలకు న్యాయం చేయడంలో ముందుండి పనిచేశామని తెలిపారు.రాబోయే రోజుల్లో ప్రజలందరి మద్దతుతో 29వ డివిజన్ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కారం చూపే విధంగా పనిచేస్తామని పేర్కొంటూ తమను గెలిపించాలని ప్రజలను కోరారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్పు క్రీడలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం, బోదులబండ గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్పు క్రీడలు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు తహసిల్దారు వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం నిర్మల అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ క్రీడాకారులు అందరూ కూడా మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి వరకు వెళ్లి బహుమతులు తీసుకురావాలి మన మండలాన్ని ఆదర్శంగా ఉంచాలని అన్నారు. ఈ క్రీడల్లో బాలురు, బాలికలు పాలుగోన్నారు..ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కట్టెకోల నాగార్జున రావు నెల్లూరు భద్రయ్య, స్థానిక ఎస్సై సంతోష్, ఎంఈఓ చలపతిరావు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, పిఎంఆర్ ట్రస్ట్ నుండి ప్రగతి , మండల స్థాయి పీడీలు ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులు వివిధ రాజకీయ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.




# జాతీయ సదస్సు బ్రోచర్ ను అభిష్కరించిన మంత్రి సీతక్క

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో మార్చి 6,7 తేదిలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ సదస్సు బ్రోచర్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్కు అవిష్కరించారు. శుక్రవారం సమ్మక్క- సారక్కల జాతర వద్ద ఆవిష్కరించారు. ఎకోస్ ఆఫ్ ది పాస్ట్, బీమ్స్ అఫ్ లైట్ ఎక్స్ ఫ్లోరింగ్ సైంటిఫిక్ పినామినా బీహైండ్ తెలంగాణ అర్కిటెక్చర్ అనే అంశం పై మార్చి 6,7 తేదీ లలో జాతీయ స్థాయి లో సదస్సు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.. ప్రస్తుత పరిస్థితులలో మంచి అంశం పై సదస్సు నిర్వహించటం అభినందనీయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు పరిశోధనల పై అసక్తి పెరుగుతుందని అన్నారు. సదస్సు ను విజయవంతం చేయాలని కోరారు. ఆటి విధంగా జాతర లో సేవలు అందించేందుకు వివిధ ప్రాంతాల విద్యార్థులకు పరిశోధనల పై ఆసక్తి పెరుగుతుందని అన్నారు. సదస్సు ను విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా జాతర లో సేవలు అందించేందుకు వచ్చిన ఎన్ఎస్ఎస్ విభాగం వాలంటీర్ల ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్. నర్సింగ్ శ్రీనివాసరావు. కాలేజీ ఆకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, ఈసం నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# 10 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా సిరిగిరి సంగీత శ్రీకాంత్ నామినేషన్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం 10వ వార్డు లో ప్రభుత్వ విప్ ఆది శీనన్న బలపరిచిన సిరిగిరి శ్రీరాములు కొడలు అభ్యర్థి సిరిగిరి సంగీత శ్రీకాంత్ నామినేషన్ వేయడం చేయడం జరిగింది10 వార్డు ప్రజలు ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటును సిరిగిరి సంగీత శ్రీకాంత్ కు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించగలరు తెలిపారు ఇచట కాంగ్రెస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# 41వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా రాపల్లి నవ్య నామినేషన్ దాఖలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బిఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ ఆదేశాల మేరకు 41వార్డ్ ప్రజల ఆశీస్సులతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గా రాపల్లి నవ్య చెలిమెల భాను ప్రసాద్ నేత 2 సెట్ ల నామినేషన్ను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఇవ్వడం జరిగింది.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# 35వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఇంటింటా ప్రచారం

- 35వ వార్డుకు సేవకులుగా పనిచేస్తాం...
- ప్రచారంలో ముందున్న వినోద భాయ్...
- గెలుపు లక్ష్యంగా ప్రచారంలో జోరు...
- భారీ మెజార్టీతో ప్రజలు ఆశీర్వదిస్తారు వినోద భాయ్ వెంకట్రావు...
- ప్రజల అభివృద్ధి మా లక్ష్యం...

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజు నామినేషన్ ప్రక్రియ పూర్తికాగానే 35వ వార్డును నిట్టు వినోద భాయ్ వెంకట్రావు కాంగ్రెస్ కార్యకర్తలతో భారీగా ఇంటింట ప్రచారం చేస్తున్నారు. ప్రతి ఇంటికి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. 35 వార్డులు ఎవరికి ఎలాంటి ఇబ్బందుల్లో ఉన్న తీర్చే బాధ్యత మాది అని వారికి హామీ ఇస్తున్నారు. ముఖ్యంగా పెన్షన్ రాని వారికి పెన్షన్లు. ఇల్లు లేని వారికి ఇల్లు. డ్రైనేజీ వ్యవస్థ. వాటర్ సమస్య. వీధిలైట్ల సమస్య. త్రాగునీరు సమస్య. 35 వ వార్డులో ఈ సమస్య మా దృష్టికి వచ్చిన వెంటనే అధికారులతో స్పందించి పరిష్కరిస్తానని తెలిపారు. మరి ముఖ్యంగా 35 వ వార్డును కామారెడ్డిలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మరియు సీనియర్ నాయకులు నయీం భాయ్ మరియు కాంగ్రెస్ పెద్దలతో సిసి రోడ్లు ఫార్మేషన్ రోడ్లు నంబర్ రోడ్లు వారి సహకారంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో నాకు సహకరిస్తున్న కార్యకర్తలకు మరియు గల్లీ వాసులకు కాంగ్రెస్ పెద్దలకు యువ నాయకులకు అందరికీ మా యొక్క ధన్యవాదములు.





## గాంధీజి వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహాన్ని శుభ్రం చేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కామారెడ్డి గ్రేటర్ సభ్యులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గాంధీజీ వర్ధంతి సందర్భంగా గాంధీ గంజ్ మార్కెట్ ఆఫీస్ ముందర గల గాంధీజీకి పూలమాలవేసి వర్ధంతి జరుపుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు చింతగారి శ్రీనివాస్ బొమ్మరిల్లు మాట్లాడుతూ అహింసా మార్గంలో భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన గాంధీజీని మనం ఎప్పుడు మరవలేమని. గాంధీజీ మార్గంలో అందరూ నడుచుకోవాలని . గాంధీ గంజి లో ఉన్న గాంధీ విగ్రహాన్ని. శుభ్రం చేసి పూలమాలలు వేసి స్మరించుకోవడం జరిగిందని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కార్యదర్శి సునీల్ కుబ్బి కోశాధికారి తోట శీను ఆర్సి గరిపల్లి శ్రీధర్ భూమేష్ కస్వ వెంకటేశం పాల్గొనడం జరిగింది.




# నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సందర్శించిన ఇంచార్జి కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ వార్డు ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని శుక్రవారం ఇంచార్జి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి సందర్శించి పరిశీలించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో గత బుధవారం నుంచి మూడు రోజులుగా నామినేషన్ల స్వీకరణ జరుగుతున్నదని తెలిపారు. ఈ ప్రక్రియను ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల ఉపసంహరణ తేదీ 31వ తేదీ కాగా, తదుపరి ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఇప్పటి వరకు అందిన నామినేషన్ల సంఖ్య, నియమించిన ఆపరేటర్ల వివరాలు, అభ్యర్థుల సంఖ్య, ఎఫ్ ఎస్ టి , ఎస్ ఎస్ టి బృందాల ఏర్పాటు, శిక్షణ తరగతుల నిర్వహణ, వెబ్‌కాస్టింగ్ సదుపాయం, ప్రింటింగ్ ప్రెస్ వివరాలు, బ్యాలెట్ బాక్సుల సరఫరా తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, ఆర్డీవో వీణ, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, తహసీల్దార్ జితేందర్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి ఐదు రోజులు ఘనంగా ఊర పండగ ఉత్సవాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం నుండి గ్రామమంతా ఏకమై అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో దోమకొండలో ఊర పండుగకు సర్వం సిద్ధం చేశారు. సుమారు 20 సంవత్సరాల క్రితం ఇక్కడ ఊర పండుగ నిర్వహించగా, నేటి నుండి ఐదు రోజులు పాటు ఘనంగా ఊర పండుగ ఉత్సవాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సార్గమ్మ నిలయమైన బురుజు కోటకు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరణ చేశారు. కట్ట మైసమ్మ, ఊరడమ్మ, ముత్యాలమ్మ ,నల్ల పోచమ్మ, ఆలయాల వద్ద సైతం అలంకరణ ఏర్పాట్లు పూర్తి చేశారు. అమ్మవార్ల విగ్రహాలు, పాదాలు, ఏనుగులు, రాట్నాలు, పలకలు ఆయుధాలను తయారు చేశారు. సర్పంచ్ ఐరన్ నరసయ్య, ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, పాలకవర్గపు సభ్యులు, కుల సంఘాల ప్రతినిధులు కలిసి ఊర పండగకు సంబంధించి నిర్వహణ కమిటీ వేసుకుని పండగను ఘనంగా జరిపేందుకు సిద్ధమయ్యారు. శుక్రవారం ఉదయం ముడుపు కట్టుట (గ్రామం దిగ్బంధం), చల్లని అంబలి చేయడం, కొలువు వేయడం,సాయంత్రం గ్రామ దేవతలకు బోనాలు తీయడం చేస్తారు. శనివారం గ్రామంలో కొలువుల తల్లి గ్రామ పర్యటన ,ఆదివారం సార్గమ్మ వద్ద రంగం, గావు ,స్థానికులు గ్రామం వదిలి వంటలకు పోవడం, సోమవారం ఊడమ్మకు పూజలు, రంగం ,గావు, మంగళవారం కట్టమైసమ్మకు పూజలు, రంగం, గావు, వంటలకు పోవడం కార్యక్రమాలు నిర్వహించినట్లు సర్పంచ్ నరసయ్య పేర్కొన్నారు. ఊర పండగను ఘనంగా విజయవంతం చేయాలని నిర్వహణ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలను కోరారు.



# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

- శాంతియుత,నిష్పక్షపాత ఎన్నికలే పోలీస్ శాఖ లక్ష్యం జిల్లా ఎస్పీ
- నామినేషన్ దాఖలు చివరి రోజు నేపథ్యంలో కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు.
- న్నికల నియమావళి (వీజజ) అమలులో రాజీ లేదు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో, కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర క్షేత్రస్థాయిలో సందర్శించి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. బారికేడ్లు,క్యూ లైన్లు మరియు భద్రతా సిబ్బంది మోహరింపును ఆయన స్వయంగా పరిశీలించి, విధుల్లో ఉన్న అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉందని తెలిపారు. అభ్యర్థులు మరియు వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తనా నియవావళిని (వీజజ) కచ్చితంగా పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా గుంపులుగా రావడం, నినాదాలు చేయడం లేదా ర్యాలీలు నిర్వహించడంపై నిషేధం ఉందని స్పష్టం చేశారు. శాంతిభద్రతల విఘాతానికి ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయం వైపు వచ్చే రహదారులపై ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా వాహనాలను నిర్ణీత పార్కింగ్ ప్రదేశాల్లోనే ఉంచాలని,ప్రధాన కూడళ్ల వద్ద నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. జిల్లాలో స్వేచ్ఛాయుత మరియు నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని ఎస్పీ తెలిపారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో కామారెడ్డి టౌన్ ఎస్.హెచ్.ఓ నరహరి, కామారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మధు మనోడే తన సొంత ఇల్లు తలుపులు తన కోసం ఎప్పుడు తెరిచే ఉంచాం

- కాంగ్రెస్ పార్టీ కి బిగ్ షాక్
- సొంత గూటికి చేరిన గూడూరు మధు మాజీ కౌన్సిలర్ గూడూరు లక్ష్మిలు - బిఆర్ఎస్ పార్టీ లో కొనసాగుతున్న చేరికల పర్వం
- 25వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ లో మధు
- మున్సిపల్ పోరులో గట్టి పోటీ ఇస్తాం...- బిఆర్ఎస్ పార్టీ వేములవాడ ఇంచార్జి చల్మెడ
- సొంత గూటికి గూడూరి మధు దంపతులు.. మున్సిపల్ బరిలో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ!

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ స్థానిక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు గూడూరి మధు, మాజీ కౌన్సిలర్ గూడూరు లక్ష్మిలు తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో వారు అధికారికంగా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ.. మధు కుటుంబం మొదటి నుంచి పార్టీతో అనుబంధం కలిగి ఉందని, సొంత గూటికి వచ్చిన వారిని సాదరంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 25వ వార్డు నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా గూడూరి మధు పోటీలో ఉంటారని ఆయన ప్రకటించారు. వార్డు అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు మరింత చేరువయ్యేందుకే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు మధు దంపతులు పేర్కొన్నారు. ఈ చేరికతో మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.



# వేములవాడ అర్బన్ మండలం ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం కార్యవర్గ నియామకం

- మండల అద్యక్షులుగా వంకాయల లక్ష్మిరాజ్యం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం ఎస్సీ.ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కార్యవర్గ నియామకం జరిగినది ఇందులో మండల అద్యక్షులుగా వంకాయల లక్ష్మి రాజ్యం ప్రాథమిక పాఠశాల రుద్రవరం మరియు సూరుపాక మహేందర్ ప్రాథమిక పాఠశాల తెట్టెకుంట ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు దురిశెట్టి లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులుగా మహిళా ఉపాధ్యక్షురాలిగా గడామల్ల యశోద ప్రాథమిక పాఠశాల చింతలఠాణ ఎన్నికయ్యారు ఎన్నికల అధికారిగా కటుకూరి ముఖేష్ వ్యవహరించగా జిల్లా అద్యక్షులు పిట్టల దేవరాజు మరాఠి అజయ్ లు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా పిట్టల దేవరాజు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పిఆర్సి ప్రకటించి డి.ఏ లను ఇవ్వాలని +నూ 317 ద్వార నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పారం లక్ష్మీనారాయణ, మారంపల్లి రాజయ్య, కటుకూరి ముఖేష్, బండ శంకర్ గంగధర రమేష్ మోరె కుమరస్వామి పాల్గొన్నారు.



## రోడ్ల పై రక్షణకు తొలి అడుగు ఆటో డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించిన యం వి ఐ ఇన్స్పెక్టర్ మాధవరావు

**నీలగిరి వార్త:మార్కాపురం జిల్లా**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం మార్కాపురం జిల్లా ప్రాంతీయ రవాణా శాఖ అధికారి (ఆర్టీఓ) కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది ఆటో డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య స్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడారు. రోడ్డు భద్రతకు సంబంధించిన నిబంధనలను ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, హెల్మెట్ ధరించడం, వాహన పత్రాలు సక్రమంగా ఉంచుకోవడం, వేగ నియంత్రణ పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రహదారి భద్రతను కాపాడుకోవడంలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.అనంతరం డాక్టర్ చైతన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రక్తపోటు, షుగర్, కంటి చూపు తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. డ్రైవర్లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలుచేయించుకోవాలని సూచించారు. అలాగే డ్రైవింగ్ సమయంలో అలసట రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమతుల ఆహారం తీసుకోవడం, తగినంత విశ్రాంతి తీసుకోవడం వంటి మెలకువలను కూడా డాక్టర్ చైతన్ వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా ఆటో డ్రైవర్లలో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, వారి ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడినట్లయిందని నిర్వాహకులు తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని ఆర్టీఓ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు.



## మార్కాపురంలో అరుంధతి చర్మకారుల వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**

భాషా సాంస్కృతిక శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి సహకారంతో "అరుంధతి చర్మకారుల వెల్ఫేర్ సొసైటీ" ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళలు, సంస్కృతి, బుర్రకథ, మరియు డప్పు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమాన్ని మార్కాపురం జిల్లా మార్కాపురం టౌన్, వై.ఎస్.ఆర్ కాలనీలోని డ్వాక్రా బజార్ ప్రాంగణంలో శుక్రవారంన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుంధతి చర్మకారుల వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ కోట్ల నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ షేక్ హుస్సేన్ భాష, ట్రెజరర్ కోట్ల మరియమ్మ, ఈ.ఎన్. మెంబర్ రామదుర్గం వెంకట రమణలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రముఖులు, మునిసిపల్ కౌన్సిల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు హాజరై తమ సహకారం అందించనున్నారని తెలిపారు. ప్రెసిడెంట్ కోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ భాషా సాంస్కృతికశాఖ సంచాలకులు ఆర్.మల్లికార్జున రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.







## హైదరాబాదు లో బాలినేని నివాసంలో గుంటక సుబ్బారెడ్డి మర్యాదభేటీ

**నీలగిరి వార్త:మార్కాపురం జిల్లా**

మాజీ మంత్రి, జనసేన రాష్ట్ర నాయకుడు బాలినేని శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాస్ రెడ్డిని దృశ్యాలువతో ఘనంగా సన్మానించారు.ఈ భేటీలో జిల్లా అభివృద్ధి కోసం చేపట్టవలసిన విధివిధానాలపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. అలాగే ప్రస్తుత సంవత్సరంలో కూటమి ప్రభుత్వం పేదలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుపై కూలంకషంగా సమీక్షించారు.ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వానికి పరస్పరం ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ అధినేతల లక్ష్యాలను సాధించేందుకు సమన్వయంతో పనిచేయాలని గుంటక సుబ్బారెడ్డిని కోరారు.ఈ సమావేశంలో గుంటక సుబ్బారెడ్డితో పాటు మాజీ డీఆర్ఈసీసీ మెంబర్ ఎం.ఎన్. రెడ్డి, కంభం వెంకటరమణ, గుంటక మహేందర్ రెడ్డి, గోలమారి శ్రీనివాస్ రెడ్డి, రాఘవ రెడ్డి సత్య, న్యాయవాది కమలాకర్, జోసెఫ్ సంపంగి తదితరులు పాల్గొన్నారు.





## మహా శివరాత్రి జాతర పోస్టర్లను ఆవిష్కరించిన ఇంచార్జి కలెక్టర్

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు ఆహ్వాన పత్రిక అందించిన ఆలయ ఈఓ, అర్చకులు
- ఫిబ్రవరి 14వ తేదీ నుంచి నిర్వహించనున్న ప్రారంభం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మహా శివరాత్రి జాతర పోస్టర్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. ఈ నెల 14వ తేదీ నుంచి వేములవాడలో నిర్వహించనున్న మహా శివరాత్రి జాతర పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆలయ ఈఓ రమాదేవి, అధికారులు, అర్చకులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆలయ ఈఓ, అర్చకులు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు వేములవాడలో మహా శివరాత్రి జాతర ఉత్సవాలు నిర్వహించనున్నామని వెల్లడించారు. 15 వ తేదీన మహా శివరాత్రి జాతర నిర్వహించనున్నామని తెలిపారు. జాతర సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లపై అధికారులను ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రణాళిక ప్రకారం అన్ని వసతులు కల్పించాలని సూచించారు కార్యక్రమంలో ఆలయ ఈఈ రాజేష్ డీఈ రఘునందన్, మైపాల్ రెడ్డి ఏఈఓ జి అశోక్ అర్చకులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.








## గాంధీ వర్ధంతి, షాహిద్ దివస్ సందర్భంగా మార్కాపురంలో కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**



78వ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి మరియు షాహిద్ దివస్ సందర్భంగా మార్కాపురం జిల్లా మార్కాపురం పట్టణంలోని గాంధీ పార్కులో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీతో పాటు అనేక మంది మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని తెలిపారు. 1948 జనవరి 30న జాతిపిత మహాత్మా గాంధీ నాథురామ్ గాడ్సే చేతుల్లో హత్యకు గురైన రోజుగా ఈ దినం భారత చరిత్రలో విషాదకరమైన రోజుగా నిలిచిందన్నారు.దేశవ్యాప్తంగా ఉదయం 11 గంటలకు రెండు నిమిషాల మౌనం పాటించి, మహాత్మా గాంధీతో పాటు దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులందరికీ నివాళులర్పిస్తారని తెలిపారు. న్యూఢిల్లీ రాజధానిలోని రాజ్‌ఘాట్ వద్ద భారతదేశ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, త్రివిధ దళాధిపతులు కలిసి గాంధీజీ సమాధికి నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు.గాంధీ వర్ధంతి శాంతి, అహింసా సిద్ధాంతాలను గుర్తు చేసుకునే రోజు మాత్రమే కాకుండా, దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన వారందరినీ స్మరించుకునే జాతీయ స్మరణ దినమని డాక్టర్ షేక్ మహబూబ్ వలి పేర్కొన్నారు. అలాగే ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం గాంధీ పేరును ప్రజల హృదయాల నుంచి తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. ఇందుకు ఉదాహరణగా మహాత్మా గాంధీ పేరుతో అమలులో ఉన్న మన్రేగా పథకాన్ని పేర్కొన్నారు.యూపీఏ1 హయాంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలో, శ్రీమతి సోనియా గాంధీ నాయకత్వంలో, అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి సహకారంతో పేద ప్రజల వలసలను అరికట్టే ఉద్దేశంతో 2006 ఫిబ్రవరి 2న అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామంలో ఈ పథకం ప్రారంభించబడిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఈ పథకానికి చట్టబద్ధత కల్పించిందని, అయితే ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం గాంధీ పేరును తొలగిస్తూ కొత్త పేర్లతో పథకాలను తీసుకురావడం దురదృష్టకరమన్నారు.గాంధీజీ హత్య దేశ ప్రజలను అప్పట్లో దిగ్భ్రాంతికి గురి చేసిందని, నేటి పాలకులు కూడా అదే సిద్ధాంతాలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రానున్న రోజుల్లో దేశ ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని ఆయన వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్, ఇమ్రాన్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, ఉమ్మడి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షేక్ రెహనాబాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ మన్సూర్, షేక్ ఇమ్రాన్, సే ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపాలిటీలో జనసేన పార్టీ అభ్యర్థి నామినేషన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపల్ ఎలక్షన్ పర్వంలో భాగంగా 8 వ వార్డు జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా సీనియర్ నాయకుడు లక్ష్మి నరస గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. పట్టణంలో పార్టీ బలంగా ఉన్న వార్డులో అభ్యర్థులను బరిలోకి దింపుతున్నట్లు వెల్లడించారు. జనసేన సిద్ధాంతాలను నమ్మి తమ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టణ ఓటర్లను కోరారు. వార్డు అభివృద్ధికి నిరంతరంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## మార్చి 15లోపు ఉపాధి హామీ పనులు పూర్తి చేసి బిల్లులు నమోదు చేయాలి : జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**

ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను వేగంగా పూర్తిచేసి మార్చి 15వ తేదీ లోపు బిల్లులను కూడా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో డ్వామా, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో ఆయన ఈ సూచనలు చేశారు.ఈ నిధులతో చేపట్టిన పనుల పురోగతిపై కలెక్టర్ ఆరా తీసి, కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించాలని స్పష్టం చేశారు. మిగిలి ఉన్న పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు ప్రాధాన్యత ప్రాతిపదికన కొత్త పనులను కూడా చేపట్టాలని ఆదేశించారు.అలాగే సంక్షేమ హాస్టళ్లలో, ముఖ్యంగా బాలికల హాస్టళ్లలో మార్చి 8వ తేదీ నాటికి మరుగుదొడ్ల నిర్మాణాలు, మరమ్మతు పనులు పూర్తి కావాలని కలెక్టర్ స్పష్టంగా తెలిపారు.ఈ సమావేశంలో డ్వామా పీ.డీ. జోసఫ్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్.ఈ. అశోక్, ఆయా శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# ఇండియా- పాకిస్థాన్ మ్యాచ్‌కి సెక్యూరిటీ పెంచిన శ్రీలంక

ప్రస్తుతం న్యూజిలాండ్‌తో ఇండియా, ఆస్ట్రేలియాతో పాకిస్థాన్ టీ20 సిరీస్‌లు ఆడుతున్నాయి. కానీ వరల్డ్ క్రికెట్ ఫ్యాన్స్ మాత్రం టీ20 ప్రపంచ కప్ 2026 కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా శ్రీలంకలో ఫిబ్రవరి 15న జరగనున్న ఇండియా జం పాకిస్థాన్ మ్యాచ్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అయితే ఆసియా కప్ సమయంలో ఇక పాకిస్థాన్, ఇండియాకి పోటీయే కాదని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. చాలా మంది అభిప్రాయం కూడా ఇదే. అయితే రాజకీయ ఉద్రిక్తతలు, ఇటీవల పాకిస్థాన్ నుంచి వస్తున్న ప్రకటనల కారణంగా మ్యాచ్ చర్చనీయాంశంగా మారింది. ఇన్ని వివాదాల మధ్య ఈ సారి మ్యాచ్ ఎలా జరుగుతుందనే క్యూరియాసిటీ ఫ్యాన్స్‌లో పెరుగుతోంది. ఇండియా- పాకిస్థాన్ మ్యాచ్ సెన్సిటివిటీని దృష్టిలో ఉంచుకుని, శ్రీలంక అధికారులు సెక్యూరిటీ అరేంజ్‌మెంట్స్ టైట్ చేశారు. టోర్నమెంట్ సజావుగా జరిగేలా చూసుకోవడానికి శ్రీలంక 'హైయెస్ట్ ప్రయారిటీ' ఇచ్చిందని లంక క్రీడాశాఖ మంత్రి సునీల్ కుమార గమాగే 'కి తెలిపారు. ఇండియా-పాకిస్థాన్ మ్యాచ్‌లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. రెండు టీమ్‌లని ప్రొటెక్ట్ చేయడానికి ఎలైట్ కమాండో యూనిట్లను మోహరించనున్నారు. టీమ్స్ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకున్న క్షణం నుంచి వారు దేశం విడిచి వెళ్లే వరకు, ఆర్మ్‌డ్ ప్రొటెక్షన్‌లో ఉంటారని అధికారులు తెలిపారు. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తమ ప్రపంచ కప్ మ్యాచ్‌ల కోసం ఇండియాకి వెళ్లడానికి నిరాకరించింది. తాము ఆడే మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని కోరగా.. చివరి నిమిషయంలో షెడ్యూల్, వెన్యూలు మార్చడం కుదరదని ఐసీసీ స్పష్టం చేసింది. వరల్డ్ కప్ కో-హోస్ట్‌గా ఉన్న శ్రీలంక కూడా గ్రూప్ మారడానికి అంగీకరించలేదు. దీంతో బంగ్లాదేశ్ టోర్నమెంట్ నుంచి పూర్తిగా వైదొలగక తప్పలేదు. ఇప్పుడు బంగ్లా స్థానంలో స్కాట్‌లాండ్ ప్రపంచ కప్ ఆడుతుంది. పాకిస్థాన్ బంగ్లాదేశ్‌కు బహిరంగంగా మద్దతు ఇచ్చింది. సిచ్యువేషన్‌ని సక్రమంగా హ్యాండిల్ చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్ కోరిన మార్పులు సరైనవేనని, వాటికి అంగీకరించాల్సిందని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. టెలికాం ఆసియా స్పోర్ట్ నివేదిక ప్రకారం, బంగ్లాదేశ్‌కు సపోర్ట్‌గా పాకిస్థాన్ భారత్‌తో జరిగే మ్యాచ్‌ను బైకాట్ చేయాలని ప్లాన్ చేస్తోంది. పాకిస్థాన్ ఆడాల్సిన ఇతర రెండు గ్రూప్ మ్యాచ్‌లను గెలిస్తే, భారత్‌తో జరిగే మ్యాచ్‌ను బహిష్కరించే అవకాశాలు ఉంటాయని పీసీబీ అధికారి ఒకరు చెప్పినట్లు రిపోర్ట్ పేర్కొంది. బంగ్లాదేశ్ సమస్యను పరిష్కరించిన తీరును తప్పుబడుతూ ఐసిసి కి అఫీషియల్ లెటర్ రాయాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ ఆలోచిస్తోంది. అయితే ఇప్పటివరకు ఎటువంటి అధికారిక నిర్ణయం ప్రకటించలేదు. మొత్తానికి రాజకీయ ఉద్రిక్తతలు టీ20 వరల్డ్ కప్‌పై మరింత ఆసక్తిని పెంచాయి. దీంతో టోర్నీకి ఎప్పుడూ జరగనంత ప్రచారం జరుగుతోంది. చివరి వరకు ఆడే టీమ్స్ కన్‌ఫర్మ్ కాకపోవడంతో షెడ్యూల్ ప్రకారం మ్యాచ్‌లు జరుగుతాయా? లేదా? అనే సందిగ్ధం నెలకొంది.



# రోహిత్ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టిన పాల్ స్టిర్లింగ్

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, టీ20 ఫార్మాట్‌లో చాలా రికార్డులే క్రియేట్ చేశాడు. వీటిలో కొన్ని ఇప్పటికీ చెక్కు చెదరలేదు. అయితే హిట్‌మ్యాన్ ఇంటర్నేషనల్ టీ20ల నుంచి రిటైర్ అయిన దాదాపు రెండు సంవత్సరాల తర్వాత.. ఓ రికార్డు బద్ధలైంది. షార్ట్ ఫార్మాట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా రోహిత్ గతంలో హిస్టరీ క్రియేట్ చేయగా, ఇప్పుడు ఆ రికార్డును ఐర్లాండ్ కెప్టెన్, ఓపెనర్ పాల్ స్టిర్లింగ్ బ్రేక్ చేశాడు. 2007లో అరంగేట్రం చేసిన రోహిత్, 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచాక రిటైర్మెంట్ అనౌన్స్ చేశాడు. కెరీర్‌లో మొత్తం 159 ఇంటర్నేషనల్ టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ మైల్‌స్టోన్ చేరుకోవడానికి రోహిత్‌కి 17 సంవత్సరాలు పట్టింది. అయితే నిన్న ఈ రికార్డును పాల్ స్టిర్లింగ్ బ్రేక్ చేసి.. కెరీర్‌లో 160వ ఇంటర్నేషనల్ టీ20 ఆడాడు. 2026 జనవరి 29న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో యూఏఈ వర్సెస్ ఐర్లాండ్ మ్యాచ్.. పాల్ స్టిర్లింగ్ ు20 కెరీర్‌లో 160వది. ఆసక్తికరంగా స్టిర్లింగ్ కూడా తన ు20 కెరీర్‌లో 17వ సంవత్సరంలో ఉన్నాడు. రోహిత్ లాగానే, ఐర్లాండ్ టీమ్‌లో అతను ఇన్నింగ్స్ స్టార్ట్ చేస్తాడు. ప్రస్తుత సిరీస్‌లో యూఏఈతో మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఆ తర్వాత శ్రీలంకలో 2026 ు20 ప్రపంచ కప్ స్టార్ట్ అవుతుంది. అంటే ఐర్లాండ్ వరుసగా టీ20 క్రికెట్ ఆడుతుంది. దీంతో స్టిర్లింగ్ రాబోయే నెలల్లో రోహిత్‌పై తన ఆధిక్యం పెంచుకునే అవకాశాలు స్టిర్లింగ్ ఇప్పుడు టాప్ ప్లేస్‌లో ఉన్నప్పటికీ, ఈ రికార్డు ఎక్కువ కాలం నిలవకపోవచ్చు. ఎందుకంటే ఇప్పుడు ు20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు గతంలో కంటే చాలా ఎక్కువగా జరుగుతున్నాయి. మిగతా రెండు ఫార్మాట్ల కంటే టీ20లు చూడటానికే ఫ్యాన్స్ ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఈ జనరేషన్ ప్లేయర్స్‌కి ఎక్కువ మ్యాచ్‌లు ఆడే అవకాశం దక్కుతుంది. పాకిస్తాన్‌కు చెందిన 31 ఏళ్ల బాబర్ ఆజం ఇప్పటికే 137 టీ20లు ఆడాడు. ఇండియన్ స్టార్ ఆల్‌రౌండర్ 32 ఏళ్ల హార్దిక్ పాండ్యా 128 మ్యాచ్‌లతో పోటీలో ఉన్నాడు. రాబోయే నెలల్లో వీరు ఈజీగా 150 మార్కును దాటే ఛాన్సులు ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్ (వంటి ప్లేయర్స్ రికార్డ్స్‌ని చూస్తే టీ20లకు పాపులారిటీ ఏ రేంజ్‌లో ఉందో అర్థమవుతుంది. కేవలం ఐదు సంవత్సరాల్లోనే సూర్య 103 మ్యాచ్‌లు ఆడాడు. యావరేజ్‌గా సంవత్సరానికి 20 కంటే ఎక్కువ గేమ్‌లలో పాల్గొన్నాడు. ఇదే స్పీడ్ కంటిన్యూ అయితే, ఈ దశాబ్దం చివరి నాటికి ఒక ప్లేయర్ 200 మ్యాచ్‌లకు చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఉన్నాయి. అరుదైన రికార్డు అందుకున్న మ్యాచ్‌లో స్టిర్లింగ్ 8(3)కే అవుట్ అయ్యాడు. అయితే ఐర్లాండ్ 178 పరుగులు చేయగలిగింది. యూఏఈ ఛేజింగ్‌లో 121కే ఆలౌట్ అయింది. రెండో టీ20 మ్యాచ్ జనవరి 31న జరుగుతుంది.







# వరల్డ్ కప్‌లో సంజూ సెంచరీ కొడతాడు భారత మాజీ క్రికెటర్ సురేష్ రైనా

టీ20 ప్రపంచ కప్‌లో భారత్ తరఫున సెంచరీ సాధించిన ఏకైక ఆటగాడిగా ఇప్పటికీ సురేష్ రైనా పేరిట రికార్డు ఉంది. అయితే ఈ ఏడాది జరగనున్న టీ20 ప్రపంచకప్ 2026కు ముందు భారత మాజీ క్రికెటర్ సురేష్ రైనా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. టీమిండియా స్టార్ బ్యాటర్లు సూర్యకుమార్ యాదవ్, అభిషేక్ శర్మ కాకుండా.. మరో ఆటగాడు ఈ మెగా టోర్నీలో సెంచరీ సాధిస్తాడని రైనా జోస్యం చెప్పాడు. ఆ రికార్డును కేరళ స్టార్ బ్యాటర్ సంజూ శాంసన్ సమం చేస్తాడని రైనా ధీమా వ్యక్తం చేశాడు. ప్రస్తుతం సంజూ శాంసన్ గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నాడు. శుభ్‌మన్ గిల్ జట్టులో లేని సమయంలో ఓపెనర్‌గా వచ్చిన శాంసన్, న్యూజిలాండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు. గత నాలుగు ఇన్నింగ్స్‌ల్లో సంజూ శాంసన్ 10, 6, 0, 24 పరుగులు మాత్రమే చేశాడు. అయినప్పటికీ సురేష్ రైనా మాత్రం సంజూ శాంసన్ సత్తాపై నమ్మకం ఉంచడం గమనార్హం."సంజూ శాంసన్ కచ్చితంగా సెంచరీ సాధించే ఆటగాళ్ల జాబితాలో ఉంటాడు. ఆయన ఓపెనర్‌గా వస్తున్నాడు కాబట్టి సెంచరీ చేసే అవకాశం ఉంది. ఇప్పటికే దక్షిణాఫ్రికాలో రెండు సెంచరీలు బాదాడు. అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ పోటీలో ఉన్నప్పటికీ, ఈ వరల్డ్ కప్‌లో సంజూనే సెంచరీ కొడతాడని నేను నమ్ముతున్నాను." అని టీమిండియా లెజెండ్ సురేష్ రైనా పేర్కొన్నాడు. 2025లో ఫామ్ కోల్పోయిన సూర్యకుమార్ యాదవ్‌కు జట్టు యాజమాన్యం ఎలాగైతే అండగా నిలిచిందో




# ఒలివియా గాడెకీ - జాన్ పీర్స్ జోడీ అద్భుతం

ఆస్ట్రేలియన్ ఓపెన్ 2026లో ఆతిథ్య దేశానికి చెందిన జోడీ సరికొత్త చరిత్ర సృష్టించింది. మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో వరుసగా రెండో ఏడాది టైటిల్ గెలుచుకుని, దశాబ్దాల కాలం నాటి రికార్డులను తిరగరాసింది. మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న ఆస్ట్రేలియన్ ఓపెన్ 2026లో ఒలివియా గాడెకీ - జాన్ పీర్స్ జోడీ అద్భుతం చేసింది. మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో ఈ ఆస్ట్రేలియా జోడీ ఫ్రాన్స్‌కు చెందిన క్రిస్టినా మ్లాడెనోవిక్ - మాన్యుయెల్ గినార్డ్ జోడీపై అద్భుత విజయం సాధించి విజేతలుగా నిలిచారు. ఈ విజయంతో గాడెకీ - పీర్స్ జోడీ పలు అరుదైన రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. ఆస్ట్రేలియన్ ఓపెన్ చరిత్రలో ఒక మిక్స్‌డ్ డబుల్స్ జోడీ వరుసగా రెండుసార్లు టైటిల్ నెగ్గడం 37 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. చివరిసారిగా 1989లో యానా నోవోత్నా - జిమ్ పుగ్ జంట ఈ ఘనత సాధించింది. ఒక ఆస్ట్రేలియా జంట వరుసగా రెండుసార్లు తమ సొంత గడ్డపై టైటిల్ నిలబెట్టుకోవడం 62 ఏళ్ల తర్వాత ఇదే మొదటిసారి. 1964లో మార్గరెట్ కోర్ట్ - కెన్ ఫ్లెచర్ జోడీ చివరిసారిగా ఈ ఫీట్ సాధించింది. రోడ్ లేవర్ ఎరీనాలో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్ అభిమానులను ఉర్రూతలూగించింది. ఫ్రాన్స్ జోడీ ఆది నుంచే దూకుడు ప్రదర్శించి 6-4తో తొలి సెట్‌ను కైవసం చేసుకుంది. గట్టి పోటీ ఎదురైనప్పటికీ, హోమ్ క్రౌడ్ మద్దతుతో ఆస్ట్రేలియా జోడీ పుంజుకుని 6-3తో రెండో సెట్‌ను గెలిచి మ్యాచ్‌ను టైబ్రేకర్ వరకు తీసుకెళ్లింది. 10 పాయింట్ల టైబ్రేకర్‌లో ఒక దశలో గాడెకీ - పీర్స్ 5-7తో వెనుకబడ్డారు. కానీ ఒత్తిడిని అధిగమించి వరుస పాయింట్లతో 10-8తో విజయాన్ని అందుకున్నారు. రెండో ఛాంపియన్‌షిప్ పాయింట్ సాధించగానే స్టేడియం మొత్తం హర్షధ్వానాలతో మారుమోగిపోయింది. ఆస్ట్రేలియా టెన్నిస్ చరిత్రలో ఈ జోడీ పేరు శాశ్వతంగా నిలిచిపోనుంది.

# ఎంపీ పీటీ ఉష భర్త శ్రీనివాస్ మృతి



భారత ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పి.టి. ఉష భర్త వి. శ్రీనివాసన్ శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. శ్రీనివాసన్ కన్నుమూశారని కుటుంబసభ్యులు తెలిపారు. ప్రస్తుతం ఆయన వయసు 67 సంవత్సరాలు. పీటీ ఉష మరణంపై క్రీడా, ఇతర రంగాల వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, శుక్రవారం తెల్లవారుజామున వి. శ్రీనివాసన్ తన నివాసంలో అకస్మాత్తుగా కుప్పకూలిపోయారు. ఇది గమనించిన కుటుంబసభ్యులు ఆయనను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఆయనను పరీక్షించిన డాక్టర్లు శ్రీనివాసన్ మృతిచెందినట్లు ప్రకటించారు. అన్ని వైద్య ప్రయత్నాలు చేసినప్పటికీ, ఆయన ప్రాణాలు దక్కలేదని.. ఆసుపత్రికి తీసుకువచ్చే సరికి పరిస్థితి చేజారిపోయిందని తెలిపారు. వి. శ్రీనివాసన్ మాజీ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి. పి.టి. ఉష యొక్క అద్భుతమైన క్రీడా జీవితం మరియు ఆమె రాజకీయ ప్రయాణంలో ఆయన ప్రతి అడుగులోనూ అండగా నిలిచారు. ఆయన ఉషకు బలమైన మద్దతుగా పరిగణించబడ్డారు మరియు ఆమె అనేక వృత్తిపరమైన విజయాల వెనుక చోదక శక్తిగా పరిగణించబడ్డారు. పి.టి. ఉష మరియు వి. శ్రీనివాసన్‌లకు ఉజ్వల్ అనే కుమారుడు ఉన్నారు. వి. శ్రీనివాసన్ మృతి పట్ల ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబం గురించే తన ఆలోచనలు ఉన్నాయని, మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కూడా వి. శ్రీనివాసన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. "రాజ్యసభ ఎంపీ మరియు భారత ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు పి.టి. ఉష భర్త శ్రీనివాసన్ మృతి చాలా బాధాకరం. పి.టి. ఉషతో పాటు ఆమె కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి. ఈ క్లిష్ట సమయంలో దేవుడు ఆమెకు మనోధైర్యాన్ని చేకూర్చాలని ప్రార్థిస్తున్నాను" అని పోస్ట్ చేశారు."




# ప్రతి ఇంట్లో కనిపించే కథ..'ఓం శాంతి శాంతి శాంతి

'ఓం శాంతి శాంతి శాంతిః' మలయాళంలో విజయవంతమైన 'జయ జయ జయ జయహే'కి రీమేక్ ఇది. బాగా చదువుకోవాలని, మంచి ఉద్యోగం చేయాలనీ భవిష్యత్తు గురించి చిన్నప్పట్నుంచీ ఎన్నో కలలు కన్న ఓ సగటు యువతి ప్రశాంతి అలియాస్ శాంతి (ఈషా రెబ్బా). కళాశాలలో జరిగిన ఓ సంఘటనతో చదువును అర్ధాంతరంగా ఆపేసి పెళ్లికి తలూపాల్సి వస్తుంది. కట్టుకున్న అమ్మాయిని తాను చదివిస్తానని మాట ఇచ్చి మరీ శాంతిని పెళ్లి చేసుకుంటాడు చేపల వ్యాపారి ఓంకార్ నాయుడు (తరుణ్ భాస్కర్). పెళ్లి తర్వాతైనా చదువుకోవచ్చనే సంతోషంతో నాయుడుతో కలిసి ఏడడుగులు వేస్తుంది. కానీ, ఆమె ఊహించింది ఒకటి, పెళ్లి తర్వాత జరిగింది మరొకటి. భర్త అనే అహంకారంతో తన కోపాన్నంతా భార్య శాంతిపై ప్రదర్శిస్తుంటాడు ఓంకార్. ఆయనకు కోపం వచ్చిందంటే భార్య చెంప పగిలిపోవల్సిందే. ఇదే విషయాన్ని కన్నవాళ్లతో చెబితే సర్దుకుపోవాలంటూ చెబుతారు. రోజు రోజుకీ భర్త పెట్టే హింస శ్రుతిమించడంతో ఒక రోజు శాంతి ఎదురు తిరుగుతుంది. తానూ చేయి చేసుకోగలననీ భర్తకు బాగా తెలిసేలా చేస్తుంది. దాంతో కంగుతిన్న ఓంకార్ ఏం చేశాడు? ఆ తర్వాత భార్యాభర్తల మధ్య యుద్ధం ఎలా సాగింది? ఇద్దరూ విడిపోయారా? లేదా? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవాల్సిందే. భాష, ప్రాంతంతో సంబంధం లేకుండా ప్రతి ఇంటినీ ఆలోచింపజేసే బలమైన కథ ఇది. ప్రతి అమ్మాయి, ప్రతి మహిళ తనని తాను చూసుకునే శాంతి పాత్ర ఇందులో ఉంది. ఓంకార్ నాయుడులా అహంకారం, ఆవేశంతో భార్యలపై చేయి చేసుకున్న మగాళ్లు ఈ సినిమా చూస్తున్నప్పుడు చాలామందే గుర్తుకొస్తారు. గోదావరి నేపథ్యాన్ని జోడించడమే ఈ సినిమాని ప్రత్యేకంగా నిలబెట్టింది. తెలుగుదనం ఉట్టిపడే పాత్రలు, గోదావరి యాస ఈ సినిమాని సొంతం చేసుకునేలా చేస్తాయి. అచ్చమైన గోదావరి ప్రాంతం నేపథ్యాన్ని ఆవిష్కరించే ప్రథమార్ధం ఈ సినిమాకి బలం. కట్టుబాట్ల పేరుతో అమ్మాయిల స్వేచ్ఛని, వాళ్ల హక్కుల్ని హరించి వేస్తున్నామని చెప్పకనే చెబుతాయి ఆ సన్నివేశాలు. ఓంకార్ నాయుడు పాత్ర పరిచయం తర్వాత సన్నివేశాలు సరదా సరదాగా మారిపోతాయి. బ్రహ్మాజీ నేపథ్యంలోని సన్నివేశాలు మరింత సందడిగా సాగుతాయి. శాంతి పాత్ర మెట్టినింట్లోకి అడుగుపెట్టాక అక్కడ ఆమెకి ఎదురయ్యే పరిణామాలు చాలా ఇళ్లల్లో చోటు చేసుకునే గృహ హింసకు అద్దం పట్టేలా ఉంటాయి. శాంతి ఎదురు తిరగడంతోనే కథ మలుపు తిరుగుతుంది. అక్కడ మొదలైన భార్యాభర్తల మధ్య యుద్ధం ఎక్కడ ముగిసిందన్నదే మిగతా సినిమా. ద్వితీయార్ధం తర్వాత ఆ ఇద్దరి మధ్య సాగే కొన్ని సన్నివేశాలు పునరావృతం అయినట్టుగా అనిపిస్తాయి. ఓంకార్ నాయుడు పాత్రలో తరుణ్ భాస్కర్ ఒదిగిపోయిన తీరు మెప్పిస్తుంది. ఆయన గోదావరి యాస పలికిన విధానం కూడా బాగుంది. భార్య తిరగబడేంత వరకూ ఒకలా కనిపించిన తరుణ్, భార్య చేతిలో తన్నులు తినప్పట్నుంచి ఆయన ప్రదర్శించిన నటన, హావభావాలు మరో స్థాయిలో ఉంటాయి. శాంతి పాత్రలో ఈషా రెబ్బా నటన ఈ సినిమాకి హైలైట్. ప్రథమార్ధంలో కళ్లతోనే భావాలు పలికిస్తూ పాత్రని పండించింది. భర్తని ఎదిరిస్తూ చేసే యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకుల్ని అలరించేలా ఉంటాయి. బ్రహ్మాజీతోపాటు ఇతర నటులు పాత్రల పరిధి మేరకు మంచి అభినయం ప్రదర్శించారు. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. దర్శకుడు గోదావరి నేపథ్యాన్ని తెరపై చూపిస్తూ కథని చెప్పిన తీరు, నందకిశోర్ సంభాషణలు ఆకట్టుకునేలా ఉంటాయి.







# జియో హాట్‌స్టార్‌లోకి 6న వస్తున్న రాజాసాబ్

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వచ్చిన ఫాంటసీ హారర్ కామెడీ చిత్రం 'ది రాజాసాబ్'. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా ఫిబ్రవరి 6 నుంచి స్ట్రీమింగ్ కానుంది. దేవనగర సంస్థానానికి ఒకప్పుడు జమిందారు గంగాదేవి (జరీనా వహాబ్). అంత గొప్ప నేపథ్యమున్నా తన మనవడు రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)తో కలిసి గంగమ్మగా సాధారణ జీవితం గడుపుతుంటుంది. తన నాన్నమ్మ అంటే రాజుకు ప్రాణం. వయసు ప్రభావం కారణంగా మతిమరుపు సమస్యలతో బాధపడుతూ ఉంటుంది గంగమ్మ. తనకు సంబంధించిన చాలా విషయాల్ని మరిచిపోయినా తన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం మరిచిపోదు. తనకు కలలో కనిపిస్తున్న తాతని ఎలాగైనా వెతికి తీసుకురమ్మని రాజాసాబ్‌ని కోరుతుంది. కానీ, కనకరాజే తనకున్న రకరకాల విద్యలతో నాన్నమ్మ, మనవడిని నర్సాపూర్ అడవిలోని రాజమహల్‌కి వచ్చేలా చేస్తాడు. ఒక దశలో ఇద్దరినీ చంపేయాలని కూడా అనుకుంటాడు. మార్మిక విద్యలెన్నో తెలిసిన కనకరాజుని రాజాసాబ్ ఎలా ఎదుర్కొన్నాడు? అసలు కనకరాజు గతమేమిటి?అతని లక్ష్యమేమిటి? రాజాసాబ్ జీవితంలోకి వచ్చిన ముగ్గురమ్మాయిలు భైరవి (మాళవిక మోహనన్), ÷-లబెస్సీ (నిధి అగర్వాల్) అనిత (రిద్ధి కుమార్) ఎవరు? తదితర విషయాలను సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.

# అమెజాన్‌లోకి వస్తున్న నారీ నారీ నడుమ మురారి'

సంక్రాంతి కానుకగా విడుదలై, విజయం అందుకున్న కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ 'నారీ నారీ నడుమ మురారి' ఓటీటీ విడుదల తేదీ తాజాగా ఖరారైంది. 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో ఫిబ్రవరి 4 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతోపాటు కన్నడ, తమిళం, మలయాళం, హిందీలోనూ ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతుందని సదరు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. సంక్రాంతి బరిలోకి చివరిగా వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తింది. ఇద్దరమ్మాయిల మధ్య నగిలిపోయే వ్యక్తిగా హీరో శర్వానంద్ , హీరోయిన్లుగా సాక్షి వైద్య, సంయుక్త ఆకట్టుకున్నారు. సీనియర్ నటుడు నరేశ్, సత్య, సునీల్, వెన్నెల కిశోర్ తమ మార్క్ కామెడీతో అలరించారు. వినోదాత్మక కథలపై తనకెంత పట్టుందో దర్శకుడు రామ్ అబ్బరాజు ఈ సినిమాతో మరోసారి నిరూపించారు. బీటెక్ చేసి ఆర్కిటెక్ట్‌గా పని చేస్తున్న కుర్రాడు గౌతమ్ (శర్వానంద్). నిత్య (సాక్షి వైద్య)తో ప్రేమలో ఉన్న తను.. ఇంట్లో వాళ్లను ఒప్పించి పెళ్లి పీటలెక్కాలని అనుకుంటాడు. ఈ పెళ్లికి తొలుత నిత్య తండ్రి రామలింగం (సంపత్ రాజ్) అడ్డు చెప్పినా.. తర్వాత అంగీకరిస్తాడు. ఆ పెళ్లి రిజిస్టర్ ఆఫీస్‌లో జరగాలని షరతు పెడతాడు. తప్పని పరిస్థితుల్లో దీనికి గౌతమ్ ఓకే అంటాడు. అలా పెళ్లికి దరఖాస్తు చేసుకున్నాక గౌతమ్‌కు ఓ అనుకోని చిక్కు ఎదురవుతుంది. దానికి, కాలేజీలో ప్రేమించిన దియా (సంయుక్త)కు ఉన్న సంబంధం ఏంటి? అసలు వాళ్లిద్దరూ ఎందుకు విడిపోవాల్సి వచ్చింది? ఈ రెండు ప్రేమకథల వల్ల గౌతమ్ తండ్రి కార్తీక్ (నరేశ్) – పిన్ని పల్లవి (సిరి హనుమంతు)ల దాంపత్య జీవితం విడాకుల దాకా ఎందుకు వెళ్లింది? అన్నది మిగతా కథ.



# రజనీ, కమల్ మల్టీస్టారర్ మూవీ జైలర్ డైరెక్టర్ చేతికి ప్రాజెక్ట్ ?

ఇండియన్ సినిమా స్థాయిని మరో మెట్టు పైకి తీసుకెళ్లిన పాన్ ఇండియా చిత్రాలు, సీక్వెల్స్, ప్రీక్వెల్స్ హవా కొనసాగుతూనే ఉంది. ఇదే క్రమంలో మల్టీస్టారర్ సినిమాలపై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోంది. ముఖ్యంగా టాప్ స్టార్స్ కలిసి కనిపిస్తే ఆ సినిమా రిలీజ్‌కు ముందే భారీ హైప్ క్రియేట్ అవుతోంది. అలాంటి క్రేజీ కాంబినేషన్‌లో ఒకటిగా సూపర్ స్టార్ రజినీకాంత్ మరియు యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ కలిసి నటించే సినిమా గత కొన్నాళ్ల క్రితం ఒక్కసారిగా సెన్సేషన్‌గా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ఇద్దరు లెజెండరీ నటులు కలిసి కనిపించే ఒక ప్రాజెక్ట్ కమల్ హాసన్ నిర్మాణంలో ఉందన్న వార్తలు ఉన్నప్పటికీ, అది కాకుండా మరోసారి వీరి కలయికలో కొత్త సినిమా రాబోతుందన్న ప్రచారం ఇప్పుడు తమిళ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా వినిపిస్తున్న బజ్ ప్రకారం, ఈ భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌ను 'జైలర్' దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ టేకోవర్ చేసినట్టు టాక్ వినిపిస్తోంది. ఈ వార్తలకు మరింత బలం చేకూర్చేలా, నెల్సన్ ఇప్పటికే రజినీకాంత్ ? కమల్ హాసన్ కలయికపై ఒక అనౌన్స్మెంట్ కట్ లేదా కాన్సెప్ట్ వీడియో తరహా విజువల్‌ను సిద్ధం చేస్తున్నాడన్న రూమర్స్ కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్ వెంటనే సెట్స్‌పైకి వెళ్లే అవకాశం మాత్రం తక్కువగా ఉందని సమాచారం. ప్రస్తుతం నెల్సన్ 'జైలర్ 2'తో పాటు ఇతర కమిట్‌మెంట్స్‌లో బిజీగా ఉండగా, తెలుగులో కూడా ఒక సినిమా చేయాల్సి ఉన్నట్టు తెలుస్తోంది. ఆ ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాతే ఈ భారీ మల్టీస్టారర్‌పై దృష్టి పెట్టే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. రజినీకాంత్, కమల్ హాసన్ ఇద్దరూ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే అది కేవలం సినిమా మాత్రమే కాకుండా ఒక చరిత్రగా నిలుస్తుందన్న అభిప్రాయం అభిమానుల్లో ఉంది. అందుకే ఈ ప్రాజెక్ట్‌పై వస్తున్న ప్రతి చిన్న వార్త కూడా భారీ చర్చకు దారి తీస్తోంది.




# పల్నాడు నేపథ్యంలో భగవంతుడు మూవీ

టాలీవుడ్ యువ నటుడు తిరువీర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'భగవంతుడు'. పల్నాడు నేపథ్యంలో ఈ సినిమా రాబోతుండగా.. తాజాగా చిత్ర యూనిట్ టీజర్‌ను విడుదల చేసింది. పల్లెటూరి నేపథ్యంలో సాగే పీరియడ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రం టీజర్‌లో చూపించిన విజువల్స్ మరియు తిరువీర్ పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ సినిమాపై భారీ ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. మసూద, ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో వంటి చిత్రాలతో నటుడిగా తన సత్తా చాటిన తిరువీర్ ఇందులో మరో విభిన్నమైన మరియు భావోద్వేగపూరితమైన పాత్రలో కనిపించబోతున్నాడు. జీజీ విహారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రవి పనస ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్‌పై రవి పనస నిర్మిస్తుండగా ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తోంది. రిషి నాగరాజు, కాలకేయ ప్రభాకర్, రవీంద్ర విజయ్, మురళీధర్ గౌడ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం తెలుగుతో పాటు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కాబోతుంది.